www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 301 | శనివారం, 28 మార్చి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 301 | SATURDAY, MARCH 28, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## సహజీవనం చట్టరీత్యా నేరం కాదు!

• వివాహితుడైన పురుషుడు పరస్పర సమ్మతితో మహిళతో లివ్‌ఇన్‌లో ఉండొచ్చు • అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు

2 లో..

# లాక్‌డౌన్ విధించం

### టీమిండియాగా పనిచేసి గడ్డు కాలాన్ని అధిగమిద్దాం..!
### తాజా పరిస్థితులను కేంద్ర, రాష్ట్రాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలి

• నిత్యావసరాల సరఫరాకు అవాంతరం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి • టీమిండియా స్ఫూర్తితో పనిచేసి దేశానికి మారదర్శకంగా నిలవాలి • పశ్చిమాసియాలో పరిస్థితులు, ఇంధన సంక్షోభం, రాష్ట్రాల సన్నద్ధతపై సమీక్ష • సీఎంలతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమావేశమైన ప్రధాని నరేంద్ర మోడీ • ఎన్నికలు ప్రకటించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు • ఇంధన సమస్యల పర్యవేక్షణకు కేంద్ర మంత్రులతో కమిటీ: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధంతో ఏర్పడిన పరిణామాల దృష్ట్యా దేశంలో లాక్‌డౌన్ విధించబోతున్నారనే వార్తలను ప్రధాని నరేంద్ర మోడీ ఖండించారు. లాక్‌డౌన్ విధించాలనే ఆలోచనే తమకు లేదని ప్రధాని స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్రాల ముఖ్యమంత్రులతో, లెఫ్టినెంట్ గవర్నర్లతో అత్యున్నత స్థాయి వర్చువల్ సమావేశం నిర్వహించిన మిగతా 2లో..

## తెలంగాణలో సజావుగా పెట్రోల్ సరఫరా



• బ్లాక్ మార్కెట్ నిరోధానికి నోడల్ అధికారులు..! • పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు సిఎస్ ఆధ్వర్యంలో కమిటీని
• పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం
• ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2 లో..



## కళ్యాణం కమనీయం..

సాంప్రదాయ బద్ధంగా భద్రాద్రి సీతారాముల కళ్యాణ మహోత్సవ తంతు

• వేడుకకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు • ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేత • పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన • సీఎంతో పాటు వేడుకలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బట్టి, పలువురు రాష్ట్ర మంత్రులు • భక్తులతో పోటెత్తిన భద్రగిరి • అన్ని ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం



భద్రాచలం, (వార్త వేదిక సూర్య)-మార్చి 27:

ఆకాశమంత పందిరి.. భూదేవంత మండపం.. వేదగోష పరిమళాలు.. జయ జయ ద్వానాలు.. ఇది.. భద్రగిరినా..? దక్షిణ అయోధ్యపురినా..? భక్తుల సంభ్రమాశ్చర్యాలు..! ఖచ్చితంగా 12 గంటలకు.. సాంప్రదాయ అభిజిత్ లగ్నాన.. రాములోరు సీతమ్మవారిని పరిణయం మాడారు.. భద్రాచలంలో శుక్రవారం జరిగిన రాములోరి కళ్యాణం వైభోగమే.. ముగ్ధ మనోహరమే.. కనులారా తిలకించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి.. భద్రగిరి భక్తులతో పోటెత్తింది.. కమనీయం రాములోరి కళ్యాణం.. భద్రాచలం దివ్య క్షేత్రంలో మిథిలా ప్రాంగణంలో శుక్రవారం జరిగిన సీతారాముల పరిణయ వేడుక ఆబాల గోపాలాన్ని మరిపించింది. ఆద్యంతం భక్తులను కనువిందు చేసింది.

2 లో..

కల్వకుంట్ల కవిత కొత్త పార్టీకి

## ముహూర్తం ఫిక్స్




• ఏప్రిల్ 25న పార్టీ పేరు ప్రకటన • మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద జెండా ఆవిష్కరణ • యువతకు, మహిళలకు తొలి ప్రాధాన్యం • బీసీ బిల్లు సాధించడం తమతోనే సాధ్యం • తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

నిజామాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 27:

నూతన రాజకీయ పార్టీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఓ మహిళగా ఈ పార్టీని మిగతా 2లో..





## సైబర్ నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం

• కరీంనగర్ పోలీసుల అదుపులో భారీ సైబర్ క్రైం ముఠా • సైబర్ నేరగాళ్లకు సహకరిస్తూ, అక్రమ లావాదేవీలకు ఉపయోగపడుతున్న మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై నిఘా • 8 కేసుల్లో మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా రూ.138కోట్ల ఫ్రాడ్ • ఇద్దరు బ్యాంక్ ఉద్యోగులతో సహా 13 మంది అరెస్టు

కరీంనగర్, (వార్త వేదిక సూర్య)-మార్చి 27:

కరీంనగర్ పోలీసులు భారీ సైబర్ క్రైం నెట్‌వర్క్‌ను ఛేధించారు. సైబర్ నేరగాళ్లకు సహకరిస్తూ, అక్రమ లావాదేవీలకు వేదికగా ఉపయోగపడుతున్న మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కరీంనగర్‌లో 8 సైబర్ క్రైం కేసుల్లో మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా రూ.138కోట్లు ఫ్రాడ్ జరగగా, ఇద్దరు బ్యాంక్ ఉద్యోగులతో సహ 13మంది నిందితులను కరీంనగర్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. మరో 11మంది పరారీలో ఉన్నారని, నిందితుల బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్‌కమిషనర్ గౌస్ ఆలం మీడియాకు వివరాలు అందించారు. కరీంనగర్‌లోని రత్నాకర్ బ్యాంక్ లిమిటెడ్(ఆర్‌బీఎల్)లో 24మంది మ్యూల్ కరెంట్ అకౌంట్‌లు తెరచి సైబర్‌ముఠాలోని చైనీస్‌కు చెందిన సైబర్ నేరగాళ్లకు మిగతా 2లో..

## ఐటీశాఖ అదుపులో తెలంగాణ హాకీ చైర్మన్



• సుమారు 12 గంటల పాటు విచారించిన ఢిల్లీ ఐటీ అధికారులు • హైదరాబాద్ శేరిలింగంపల్లికి చెందిన కొండా విజయ్‌కుమార్‌కు 'గోల్డ్ మ్యాన్'గా పేరు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 27:

హైదరాబాద్ శేరిలింగంపల్లికి చెందిన తెలంగాణ హాకీ చైర్మన్ కొండా విజయ్‌కుమార్‌ను ఢిల్లీ ఐటీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. న్యూఢిల్లీలో జరుగుతున్న హాకీ ఇండియా అవార్డుల ప్రదానోత్సవానికి బయలుదేరిన విజయ్‌కుమార్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో గురువారం ఐటీ అధికారులు అదుపులోకి తీసుకొన్నారు. ఒంటిపై భారీగా బంగారు ఆభరణాలు ఉండటంతోనే అతన్ని అదుపులోకి తీసుకొన్నట్టు తెలిసింది. విజయ్‌కుమార్ న్యూఢిల్లీ ఎయిర్‌పోర్టులో దిగగానే ఢిల్లీ ఐటీ అధికారులు అదుపులోకి తీసుకొని విచారించినట్టు తెలిసింది. అతని మిగతా 2లో..

# ఇకపై దాడులు ఉధృతం!

• ఇజ్రాయెల్ రక్షణ మంత్రి వార్నింగ్ • ఇజ్రాయెల్‌లో సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు • ఇరాన్‌తో చర్చల్లో పురోగతి ఉందని ట్రంప్ ప్రకటన • అసలు చర్చలే జరగడం లేదని స్పష్టం చేసిన ఇరాన్ • మరోవైపు సైలెంట్‌గా భూతల దాడులకు సిద్ధమవుతున్న అమెరికా • పశ్చిమాసియాకు 10,000 మంది సైనికులు! • ప్రతిగా 10లక్షల మంది యుద్ధ వీరులను సన్నద్ధం చేసిన ఇరాన్

దుబాయ్: యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న చర్చల్లో పురోగతి ఉందని వెల్లడిస్తూ హార్ముజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్‌కు మరి కొంత వ్యవధిని ఇస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక పక్క ప్రకటించగా ఇరాన్‌పై దాడులను తీవ్రతరం చేసి విస్తరిస్తామని మరోపక్క ఇజ్రాయెల్ శుక్రవారం ప్రకటించింది. కాగా, ఇరాన్ కూడా తగ్గే సూచనలు ఏవీ కనిపించడం లేదు. స్టాక్ మార్కెట్లు కుదేలవుతుండటం, యుద్ధం వల్ల కలిగే ఆర్థిక పరిణామాలు పశ్చిమాసియాను దాటి చాలా దూరం విస్తరించడంతో హార్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టును సడలించాలని ట్రంప్‌పై ఒత్తిడి పెరుగుతున్నది. జలసంధిపై నియంత్రణను వదులుకోవడంతోపాటు కాల్పుల విరమణ కోసం అమెరికా చేసిన 15 అంశాల ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించింది. అమెరికా అదే సమయంలో హార్ముజ్ జలసంధిని ఇరాన్ నుంచి చేజిక్కించుకునేందుకు సైనిక చర్య కోసం వేలాది బలగాలను పశ్చిమాసియాకు పంపాలని కూడా ట్రంప్ నిర్ణయించారు. ఏప్రిల్ 6 నాటికి జలసంధిని తెరవకపోతే ఇరాన్ ఇంధన ప్లాంట్లను ధ్వంసం చేయాలని తాను ఆదేశిస్తానని ట్రంప్ హెచ్చరించారు. మిగతా 2లో..






## హెచ్-1బీ వీసాదారుల వేతనాల పెంపు!

• అమెరికన్ల ఉద్యోగాలు కాపాడేందుకు ఆ దేశ కార్మిక శాఖ ప్రతిపాదన?
• విదేశీయుల నియామకాలను తగ్గించేందుకే..
• బ్లూమ్‌బర్గ్ నివేదికలో వెల్లడి

2 లో..

సంపుటి: 1 సంచిక: 301 వార్త వేదిక సూర్య || శనివారం, 28 మార్చి, 2026 ||

# లాక్‌డౌన్ విధించం

(మొదటి పేజీ తరువాయి)

మోడీ ఎల్పీజీ, పెట్రోల్, ఎరువుల కొరతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వ్యాపార స్థిరత్వం, ఇంధన భద్రతపై ఎల్జీ, సీఎంలకు కీలక సూచనలు చేసిన ప్రధాని టీమిండియాగా పనిచేసి ఈ గడ్డు కాలాన్ని అధిగమిద్దామని పిలుపునిచ్చారు. నాలుగు వారాలుగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో భారత దేశంలో నెలకొన్న పరిస్థితులపై తొలిసారి ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. కరోనా కాలంలో మాదిరిగానే ఈ కఠినమైన పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీమిండియాగా పనిచేస్తూ అధిగమిద్దామని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు. గ్యాస్, పెట్రోల్, ఎరువుల సరఫరాపై ఆరా తీసిన ప్రధాని పరస్పర సహకారం, సత్వర స్పందనతో వ్యవహరించాలని కోరారు. మార్చి ఆరంభం నుంచి యుద్ధం పర్యావసానాలను మంత్రుల బృందం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని చెప్పిన ప్రధాని ఈ సమయంలో ఆర్థిక, వాణిజ్య స్థిరత్వం.. ఇంధన భద్రతకు ప్రాధాన్యమివ్వాలని కీలక సూచనలు చేశారు. అంతర్జాతీయంగా కల్లోల పరిస్థితులు నెలకొన్న వేళ పౌరుల ప్రయోజనాలను కాపాడడం, పరిశ్రమలు, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడం చాలా ముఖ్యమని సీఎంలకు ప్రధాని స్పష్టం చేశారు.

### తీర ప్రాంతాల వద్ద

వ్యవసాయ రంగం విషయంలో ముందస్తు ప్రణాళికల అవసరం ఉందని చెప్పిన మోడీ ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరత ఏర్పడకుండా చూడాలని తెలిపారు. ఎరువుల పంపిణీలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మోడీ సూచించారు. తీర ప్రాంతాలు, సరిహద్దు ప్రాంతాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని ప్రధాని సూచించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా సోషల్ మీడియాలో ప్రచారమయ్యే వందతులపై అప్రమత్తంగా ఉండాలని మోడీ తెలిపారు. ఆన్‌లైన్ మోసాలు, తప్పుడు, నకిలీ ఏజెంట్ల మీద నిఘా పెట్టాలని సీఎంలకు మోదీ సూచించారు. రెండుగంటలకు పైగా జరిగిన ఈ వర్చువల్ సమావేశంలో హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ఎన్నికలు లేని రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.

పశ్చిమాసియాలో ఘర్షణలు, హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల కారణంగా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తడంతో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇంధన సంక్షోభంపై చర్చించారు. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలు, రాష్ట్రాల సన్నద్ధతను సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. దేశ ఇంధన అవసరాలను తీర్చేందుకు, ఇంధన సరఫరా స్థిరంగా ఉండేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. అయితే క్షేత్రస్థాయిలో అమలు కోసం రాష్ట్రాల సహకారాన్ని ఇప్పటికే కోరింది. పశ్చిమాసియాలో పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా అన్ని దేశాలపై పడిందని, భారత్‌పైనా ప్రభావం ఉందని ప్రధాని మోదీ పార్లమెంటు ఉభయసభల్లోనూ ప్రకటించారు. కోవిడ్ మహమ్మారిని సమష్టిగా ఎదుర్కొన్నట్టే తాజా పరిస్థితులను కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్రాలను కోరారు. టీమిండియా స్పిరిట్‌తో పనిచేసి దేశానికి మారదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రులతో మోదీ తాజాగా వర్చువల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### హాజరైన పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు

ప్రధానమంత్రి నిర్వహించిన వర్చువల్ మీట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, జేకే సీఎం ఒమర్ అబ్దుల్లా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ పాల్గొన్నారు.

### ఇంధన సమస్యల పర్యవేక్షణకు కేంద్ర మంత్రులతో కమిటీ

పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. లీటరుకు రూ.10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని వినియోగదారులను కోరింది.

# తెలంగాణలో సజావుగా పెట్రోల్ సరఫరా

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 27:

పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించి సమీక్షకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో గ్యాస్, పెట్రోల్ సంక్షోభం తలెత్తకుండా తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీఎస్ ఆధ్వర్యంలోని కమిటీ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని ప్రధానమంత్రి మోదీ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. 33 జిల్లాల్లోనూ గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాలు.. బ్లాక్ మార్కెట్ నిరోధానికి కమిటీలు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించినట్లు సీఎం తెలిపారు. ప్రాధాన్య క్రమంలో ఆసుపత్రులు, పాఠశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను పంపుతున్నట్లు సీఎం వెల్లడించారు.

# ఐటీశాఖ అదుపులో తెలంగాణ హాకీ చైర్మన్

(మొదటి పేజీ తరువాయి)



ఒంటిపై ఉన్న బంగారం మొత్తాన్ని సీజ్ చేయడంతోపాటు విజయ్ పేరుపై ఉన్న స్థిర, చర ఆస్తులపైనా ఆరా తీశారు. హాకీ ఇండియా అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా ఢిల్లీకి వెళ్లిన కొండ విజయ్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. హాకీ అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా గురువారం నాడు ఢిల్లీకి విజయ్ బయలుదేరారు. అయితే, శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనే అతన్ని అడ్డుకున్న ఐటీ అధికారులు పాన్ కార్డును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతను ఢిల్లీ వెళ్లగా అక్కడి ఐటీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. విజయ్ ఒంటిపై ఉన్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్ పోర్టులోనే విచారణ ప్రారంభించారు. దాదాపు 12 గంటల పాటు విచారణ సాగింది. అతని అభ్యర్థన మేరకు అవార్డుల ప్రదానోత్సవానికి వెళ్లేందుకు తాత్కాలిక అనుమతి ఇచ్చారు. పిలిచినప్పుడు మరోసారి విచారణకు రావాలని అతనికి చెప్పినట్లు తెలుస్తోంది.

# సైబర్ నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్‌లో ప్రధాన నిందితులు బండారి సాయిరాం ఇన్‌స్టాగ్రాంద్వారా మ్యూల్ ఖాతా వివరాలు పంపించారని సీపీ తెలిపారు. ఈ ఖాతాల ద్వారా సైబర్ ముఠా నేరగాళ్లు చేసిన నేరాలకు సంబంధించి వర్చువల్ ఖాతాల ద్వారా12 కోట్ల 25 లక్షల 31 వేల 665 రూపాయలు, ఆర్‌బీఎల్ మ్యూల్ ఖాతాలద్వారా 125 కోట్ల 80 లోల 71వేల 688రూపాయలు మొత్తం సుమారు 138కోట్ల రూపాయలను కొల్లగొట్టారని తెలిపారు. సైబర్ క్రైం మోసాలపై కరీంనగర్‌లో నమోదైన 8 కేసుల్లో ప్రధాన నిందితుడు జగిత్యాల జిల్లా వెల్గటూర్‌కు చెందిన బండారి సాయిరాం(30) చైనీస్ సైబర్ క్రైం ముఠాతో సంబంధాలు కలిగి ఉండగా అతనికి బుగ్గారం మండలం గోపాల్‌పూర్‌కు చెందిన అనుమాండ్ల రంజిత్(36), పెద్దపల్లి జిల్లా ధర్మారంకు చెందిన అలిగేటి మల్లేశం(37), జగిత్యాలకు చెందిన భోగ రాకేష్(35), రామడుగుకు చెందిన బండి ప్రణయ్(25)లు సహకరిస్తూ అమాయకుల నుంచి మ్యూల్ ఖాతాలు తెరిపించి, ఖాతా పుస్తకం, ఏటీఎం కార్డులతోసహా కిట్‌ను ప్రధాననిందితుడు బండారి సాయిరాంకు అప్పగించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ సైబర్ నేరగాళ్ళకు మ్యూల్ కరెంట్ అకౌంట్లు తెరిచేందుకు రత్నాకర్ బ్యాంక్ లిమిటెడ్ మేనేజర్ హన్మకొండకు చెందిన భువనగిరి కళ్యాణ్(52), క్యాషియర్ కరీంనగర్‌కు చెందిన ఆయేషా బేగం(30)లు సహకరించారని సీపీ తెలిపారు. ఇందుకుగాను ఒక్కో ఖాతకు 30 నుంచి రూ.35వేలు బ్యాంక్ మేనేజర్, క్యాషియర్ డబ్బులు తీసుకున్నారని, సైబర్ నేరగాళ్ళతో వాట్సప్ చాటింగ్, కాల్‌రికార్డుల ఆధారాలు లభించినట్లు తెలిపారు. కాగా ధర్మారంకు చెందిన విభూది రాంకుమార్ (37), జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్‌కు చెందిన నత్తర్ల శ్రీనివాస్ (39), వరంగల్‌కు చెందిన కర్రె రాజు(35), జగిత్యాలకు చెందిన కల్లెడ మహేందర్(36), కొంద్ర నరహరి(37), కల్లెడ రాజేష్(27)లు ఆర్‌బీఎల్‌లో ఖాతాలు తెరచి ప్రధాన నిందితుడు బండారి సాయిరాంకు అప్పగించారని, ఇందుకుగాను ఒక్కో ఖాతాదారుడికి 30 వేల రూపాయలుతో పాటు వారి ఖాతాను ఉపయోగించుకుని ప్రతి లావాదేవికి 2 నుంచి 4 శాతం కమిషన్ రూపంలో డబ్బులు ముట్టాయని సీపీ గౌస్ ఆలం వివరించారు. ఖాతాదారులతోపాటు మధ్యవర్తులు, బ్యాంక్ ఉద్యోగులకు కమిషన్ రూపంలోనే 3 కోట్ల వరకు ముట్టినట్లు విచారణలో వెల్లడైందని సీపీ తెలిపారు. కరీంనగర్ పోలీస్‌కమిషనరేట్ పరిధిలో జరిగిన సైబర్ నేరాలకు సంబంధించి నేషనల్ క్రైం రికార్డు బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ)లో 815 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఇప్పటి వరకు 20 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి 25 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. సంబంధిత ఖాతాలను ఫ్రీజ్ చేశామని తెలిపారు. సైబర్ నేరాలకు పాల్పడిన నిందితులు ఆ డబ్బులను విదేశాలకు మళ్ళిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసుల్లో మిగతా నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుల్లో ఒక రాజకీయనాయకుడు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సైబర్ ముఠాను అరెస్టు చేయడంలో కృషి చేసిన పోలీసు అధికారులను సీపీ అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, సీఐలు కె రాంచందర్‌రావు, సృజన్‌రెడ్డి, తిరుమల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నా రు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీ లు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలం గాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమ నించాలని కవిత అన్నారు. నేను నిజామాబాద్ బిడ్డను. ఈ మట్టి మంచిది. ఇక్కడి నుంచి తీసు కునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ఉన్నప్పుడు.. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయమన్నారు కవిత. రోజు ప్రజల అవస్థలు చూశామని వ్యాఖ్యానించారు. అందు కోసమే ఓ కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అందరూ మెచ్చేలా పార్టీ ఉంటుందని, సర్వోదయ తెలంగాణ రావాలని కవిత కాంక్షించారు. 'మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసు కుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీ గా, ఇంటి పార్టీగా కొత్త పార్టీ రాబోతోంది. అవస రమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

# సహజీవనం చట్టరీత్యా నేరం కాదు!

- వివాహితుడైన పురుషుడు పరస్పర సమ్మతితో మహిళతో లివ్‌ఇన్‌లో ఉండొచ్చు
- అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు



అలహాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 27:

వివాహితుడైన పురుషుడు ఒక మహిళతో సహజీవనం చేయడం చట్టరీత్యా నేరం కాదని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. వ్యక్తిగత హక్కులను పరిరక్షించాల్సిన న్యాయస్థానం విధిని సామాజిక నైతికత అధిగమించలేదని కూడా హైకోర్టు పేర్కొన్నది. మహిళ కుటుంబం నుంచి ఎదురవుతున్న బెదిరింపుల నుంచి రక్షణ కోరుతూ ఓ సహజీవన జంట దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు వివాహితుడైన పురుషుడు మేజర్ అయిన మహిళతో పరస్పర అంగీకారంతో సహజీవనం చేసినపుడు ఇందులో ఎలాంటి నేరం లేదని తెలిపింది. వివాహితుడైన పురుషుడు మేజర్ అయిన మరో మహిళతో ఆమె అంగీకారంతో సహజీవనం చేస్తున్నంత మాత్రాన అతనిపై ఎలాంటి నేరం మోపడానికి ఆస్కారం లేదు. నైతికతను, చట్టాన్ని వేర్వేరుగా ఉంచాలి. చట్టప్రకారం ఎలాంటి నేరం రుజువు కానపుడు పౌరుల హక్కులను పరిరక్షించే విషయంలో న్యాయస్థానం తీసుకునే చర్యలకు సామాజిక అభిప్రాయాలు, నైతికత మార్గదర్శకం కావు అని న్యాయస్థానం పేర్కొన్నది. తన ఇష్టప్రకారమే ఆ వ్యక్తితో కలసి జీవిస్తున్నానని పోలీసు సూపరింటెండెంట్‌కు ఆ మహిళ తెలియచేసిందని, అయినప్పటికీ తన కుటుంబం నుంచి వస్తున్న పరువు హత్య బెదిరింపులపై పోలీసులు చర్య తీసుకోలేదని హైకోర్టు పేర్కొన్నది. ఇద్దరు మేజర్లను రక్షించడం పోలీసుల విధిగా కోర్టు స్పష్టం చేసింది. ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్‌పీ ఎటువంటి చర్య తీసుకోలేదని పేర్కొన్న హైకోర్టు సహజీవనం చేస్తున్న ఇద్దరు మేజర్లను రక్షించాల్సిన బాధ్యత పోలీసులదని తెలిపింది. ఆ జంటకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత షాజహాన్‌పూర్ ఎస్‌పీదేనని పేర్కొంటూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసు జారీచేసింది.

# హెచ్-1బీ వీసాదారుల వేతనాల పెంపు!

- అమెరికన్ల ఉద్యోగాలు కాపాడేందుకు ఆ దేశ కార్మిక శాఖ ప్రతిపాదన?
- విదేశీయుల నియామకాలను తగ్గించేందుకే..
- బ్లూమ్‌బర్గ్ నివేదికలో వెల్లడి

వాషింగ్టన్: అమెరికాలో పనిచేస్తున్న హెచ్-1బీ వీసాదారులు, ఇతర విదేశీ కార్మికుల వేతనాలు పెంచాలని యోచిస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగం ప్రకటించింది. అమెరికన్ల ఉద్యోగాలను కాపాడేందుకు ఆ దేశ కార్మిక శాఖ ఈ ప్రతిపాదన చేసింది. ప్రస్తుతం అమెరికన్లకు ఆయా కంపెనీలు తక్కువ వేతనాలు చెల్లించడం, జీతం ఎక్కువ డిమాండ్ చేసిన వారిని ఉద్యోగాల్లోంచి తీసేసి తక్కువ వేతనానికి పనిచేసే వలస కార్మికులను నియమించుకుంటున్నాయని ఆరోపణలు ఉన్నాయి. దానిని నిరోధించడానికి అమెరికా కార్మిక శాఖ ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. దీని కారణంగా అమెరికా దేశస్థులకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు రావడమే కాక, వారికి ఉద్యోగ భద్రత ఏర్పడుతుందని పేర్కొన్నది. ఈ కొత్త నిబంధనల ప్రకారం అమెరికాలోని కంపెనీలు హెచ్-1బీ వీసా, కొన్ని రకాల గ్రీన్‌కార్డు విభాగాలకు చెందిన విదేశీ కార్మికులను నియమించుకుంటే వారికి గణనీయంగా అధిక వేతనాలు తప్పనిసరిగా చెల్లించాలి. అమెరికన్ల జీతాలను తగ్గించడాన్ని నిరాకరించే లక్ష్యంతో ట్రంప్ యంత్రాంగం ఈ నిబంధనలను ప్రతిపాదించిందని బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఈ చర్య విదేశీ కార్మికులకు అమెరికన్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందేలా నిర్ధారిస్తుందని పేర్కొన్నది.

# ఇకపై దాడులు ఉధృతం..

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్‌తో చర్చల్లో మంచి పురోగతి ఉందని ట్రంప్ ప్రకటించగా అసలు సంప్రదింపులేవీ జరగడం లేదని ఇరాన్ స్పష్టం చేసింది.

### ఇజ్రాయెల్‌లో సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు

ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ శుక్రవారం దాడులు ముమ్మరం చేసింది. ఇరాన్ క్షిపణులను కూల్చివేయడమే రోజువారీ పనిగా నడుస్తున్నదని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ తెలిపారు. యుద్ధ నేరాలకు పాల్పడినందుకు ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఇరాన్‌పై దాడులు ఉధృతం చేస్తామని, ఆయుధాల తయారీ, వాడకంలో సాయపడుతున్న ప్రాంతాలు, భవనాలపై అదనపు దాడులు జరుగుతాయని కట్జ్ తెలిపారు. టెహ్రాన్‌లో బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధాలు తయారు చేసే భవనాలపై శుక్రవారం దాడులు జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. పశ్చిమ ఇరాన్‌లో క్షిపణి లాంచర్లు, నిల్వ ప్రదేశాలపై కూడా దాడులు జరిపినట్లు కట్జ్ చెప్పారు. లెబనాన్ రాజధాని బీరుట్‌లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన దాడిలో ఇద్దరు మరణించారు. ఇజ్రాయెల్‌లో జరిగిన దాడుల్లో 18 మంది మరణించగా లెబనాన్‌లో నలుగురు ఇజ్రాయెలీ సైనికులు చనిపోయారు. లెబనాన్‌లో ఇద్దరు ఇజ్రాయెలీ సైనికులు కూడా గాయపడినట్లు అధికారులు చెప్పారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత లెబనాన్‌లో 1,100 మందికిపైగా మరణించగా ఇరాన్‌లో 1,900 మంది మరణించారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో నలుగురు అమెరికన్ సైనికులు మరణించగా మరో నలుగురు గాయపడ్డారు. గల్ఫ్, అరబ్ దేశాల్లో 20 మంది మరణించారు. ఇరాన్ బలపరుస్తున్న ఇరాక్‌లోని తీవ్రవాదలు జరిపిన దాడుల్లో 80మంది సైనికులు మరణించారు.

### సైలెంట్‌గా భూతల దాడులకు సిద్ధం

అమెరికా, ఇజ్రాయెల్‌తో భూతల యుద్ధం జరగవచ్చని ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో 10 లక్షల మందికిపైగా యోధులను ఇరాన్ సమీకరించినట్లు తెలిసింది. ఈ 10 లక్షల మందిలో సైనిక సిబ్బంది, వలంటీర్లు ఉన్నట్లు ఇరాన్ ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ తాస్నిం వార్తాసంస్థ తెలిపింది. సమీకరించిన ఈ దళాలు భిన్న పరిస్థితులను ఎదుర్కోగల సామర్థ్యంతో ఉన్నట్లు వర్గాలు తెలిపాయి. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డు కోర్(ఐఆర్‌జీసీకి చెందిన బసీజ్ (వలంటీర్ పారామిలిటరీ ఫోర్స్) నియామక కేంద్రాలు, సైన్యంలో దళాల సంఖ్య పెరిగిందని, దేశాన్ని రక్షించంలో పాలుపంచుకునేందుకు సంసిద్ధత తెలియచేస్తూ భారీ సంఖ్యలో యువ ఇరానియన్లు ముందుకు వచ్చారని వర్గాలు పేర్కొన్నాయి. ఖర్గ్ ద్వీపంలో తన బలగాలను ఇరాన్ ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున పెంచింది. అదనపు బలగాలతోపాటు గగనతల రక్షణ వ్యవస్థలు, ఆత్మరక్షణ ఉచ్చులను కూడా ద్వీపంలో ఏర్పాటు చేసింది. ఇరాన్‌కు చెందిన ద్వీపాలను ఆక్రమించుకునే ప్రయత్నం చేయవద్దని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ బుధవారం శత్రువులను హెచ్చరించారు. ఇరాన్ శత్రువులు ప్రాంతీయ దేశాలలో ఒకదాని మద్దతుతో ఒక ఇరానియన్ ద్వీపాన్ని ఆక్రమించుకోవడానికి సిద్ధపడుతున్నట్లు తమ వద్ద సమాచారం ఉందని పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ బుధవారం ఎక్స్‌లో పేర్కొన్నారు.

### పశ్చిమాసియాకు 10,000 మంది సైనికులు!

ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నప్పటికీ పశ్చిమాసియాకు అదనంగా 10,000 బలగాలను పంపాలని అమెరికా యోచిస్తున్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్‌లో గురువారం వెలువడిన వార్తను ఉటంకిస్తూ జెరూసలెం పోస్టు పేర్కొన్నది. ఇప్పటికే పశ్చిమాసియాలో నియమించిన 82వ ఎయిర్‌బోర్న్ డివిజన్ బలగాలకు అదనంగా ఇన్‌ఫాంట్రీ, సాయుధ వాహనాలను పంపాలని అమెరికా భావిస్తున్నట్లు యుద్ధ శాఖ అధికారులను ఉటంకిస్తూ జెరూసలెం పోస్టు తెలిపింది. ఖర్గ్ ద్వీపం వంటి ఇరాన్ వ్యూహాత్మక ప్రయోజనాలను నేరుగా లక్ష్యం చేసుకుని 82వ ఎయిర్‌బోర్న్ డివిజన్‌ను మోహరించనున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. అదనపు బలగాలను ఎక్కడకు పంపిస్తారన్న విషయమై స్పష్టత లేదని వాల్ స్ట్రీట్ జర్నల్ పేర్కొన్నది. బలగాల మోహరింపునకు సంబంధించి అన్ని ప్రకటనలు యుద్ధ శాఖ నుంచి వస్తాయని వైట్ హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ అన్నా కెల్లీ చెప్పారు. సైనిక ప్రత్యామ్నాయలన్నిటిపై తుది నిర్ణయం అధ్యక్షుడు ట్రంప్‌దేనని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

# కల్యాణం కమనీయం

భద్రాచలం, (వార్త వేదిక సూర్య)-మార్చి 27:

ఆకాశమంత పందిరి.. భూదేవంత మండపం.. వేదగోష పరిమళాలు.. జయ జయ ద్వానాలు.. ఇది.. భద్రగిరినా..? దక్షిణ అయోధ్యపురినా..? భక్తుల సంభ్రమాశ్చర్యాలు..! ఖచ్చితంగా 12 గంటలకు.. సాంప్రదాయ అభిజిత్ లగ్నాన.. రాములోరు సీతమ్మ వారిని పరిణయం మాడారు.. భద్రాచలంలో శుక్రవారం జరిగిన రాములోరి కళ్యాణం వైభోగమే.. ముగ్ధ మనోహరమే.. కనులారా తిలకించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి.. భద్రగిరి భక్తులతో పోటెత్తింది.. కమనీయం రాములోరి కళ్యాణం.. భద్రాచలం దివ్య క్షేత్రంలో మిథిలా ప్రాంగణంలో శుక్రవారం జరిగిన సీతారాముల పరిణయ వేడుక ఆబాల గోపాలాన్ని మరిపించింది. ఆద్యాంతం భక్తులను కనువిందు చేసింది. శుక్రవారం వేకువజామునే రామాలయంలో తొలుత అర్చక స్వాములు స్వామివారికి సుప్రభాత సేవ జరిపారు. అనంతరం నివేదన గావించారు. మూల వర్లకు అభిషేకం జరిపారు. తొలుత ఆలయంలో ఏకాంతంగా ధృవమూర్తుల కళ్యాణం నిర్వహించారు. తదుపరి ఉత్సవమూర్తులకు అలంకారం గావించారు. స్వామివారిని పల్లకిపై కూర్చుండబెట్టి వేదమంత్రాలు, బాజా భజంత్రీలు, కోలాట దృశ్యాలు నడుమ ఊరేగింపు నిర్వహించి స్వామివారిని మిథిలా ప్రాంగణం వద్దకు తీసుకువచ్చారు. శిల్పకళా శోభిత కళ్యాణ మండపంపై స్వామివారిని కూర్చుండబెట్టి అర్చక స్వాములు కళ్యాణ తంతును నిర్వహించారు. తొలుత తిరు కళ్యాణ సంకల్పం గావించారు. విశ్వక్సేన పూజ జరిపి, పుణ్యాహవాచనం గావించారు. 24 అంగుళాల పొడవు గల 12 దర్భలతో అల్లిన దర్భతాడును సీతమ్మ వారి నడుముకు బిగించారు. రామయ్య కుడి చేతికి సీతమ్మ వారి ఎడమ చేతికి రక్షా సూత్రాలు తొడిగారు. స్వామివారికి సువర్ణ యజ్ఞోపవీతాన్ని ధరింప చేశారు. అనంతరం కన్యాదానం చేశారు. మధ్యాహ్నం 12 గంటలు సమీపించగానే అభిజిత్ లగ్నాన సీతారాముల వారి శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. జనకమహారాజు, దశరథ మహారాజు తరపున చేయించిన రెండు మంగళ సూత్రాలు శ్రీ భక్త రామదాసు వారు చేయించిన మరొక మంగళసూత్రంతో కలిపి మొత్తం మూడు సూత్రాలతో మాంగల్యధారణ గావించారు. తదుపరి తలంబ్రాల తంతు జరిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం సందర్భంగా భక్తులు శ్రీరామ జయరామ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా జయ జయ ద్వానాలు చేశారు. దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనంతో భద్రాచలం పోటెత్తింది. రామాలయ పరిసరాలు కిక్కిరిశాయి. కళ్యాణం అనంతరం భక్తులు భద్రాచల రామున్ని బారులు తీరి మరి దర్శించుకున్నారు. భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. స్థానికులు భక్తులకు అన్నదానం, పులిహోర,మజ్జిగ, మంచినీళ్లు,పానకం అందజేసి తమ భక్తి భావాన్ని చాటారు .

### వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సీఎం సమర్పణ

రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎంతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా భద్రాచలంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ప్రత్యేక హెలికాప్టర్లో భద్రాచలం తరలివచ్చిన సీఎం తొలుత శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని కుటుంబ సభ్యులతో దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద రూ.351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం మిధులా ప్రాంగణంకు చేరుకొని కళ్యాణాన్ని తిలకించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ,సీతక్క,ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పలువురు న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, భద్రాచలం రామాలయం ఈవో దామోదర్ రావు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## బౌద్ధనగర్ లో ఘనంగా శ్రీరామనవమి పండుగ వేడుకలు

సికింద్రాబాద్, మార్చి 27(వార్త వేదిక సూర్య)

శ్రీరామనవమి పండుగ సందర్భంగా శుక్రవారం బౌద్ధనగర్ డివిజన్ రామాలయం, ఎల్ ఎన్ నగర్ అశోక్ నగర్ అంబర్ నగర్ మార్కండేయ ఆలయం పలు చోట్ల ఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ కంది శైలజ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆ యొక్క శ్రీరాముని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, సాయి యాదవ్, నరేష్, భరద్వాజ్ రామాలయం చైర్మన్ బాచి, ప్రేమ కుమార్, గుర్రం మల్లేష్, శ్రీధర్, నవీన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ మార్చి 27 (వార్త వేదిక సూర్య ):-





శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షించారుఅనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా, సత్యనిష్ఠకు ఆదర్శంగా నిలిచిన మహానుభావుడని పేర్కొన్నారు. రాముని జీవితం నీతి, న్యాయం, కర్తవ్యబోధలను నేర్పుతుందని, ప్రతి ఒక్కరూ రాముడి చూపిన మార్గంలో నడుస్తూ సద్గుణాలను అలవర్చుకోవాలని సూచించారుసమాజంలో పరస్పర గౌరవం, సహనం, సత్యనిష్ఠ వంటి విలువలను పెంపొందించుకోవడం ద్వారా ఆదర్శవంతమైన పౌరులుగా ఎదగగలమని అన్నారు. అలాంటి పౌరుల సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని ఎమ్మెల్యే స్పష్టం చేశారు ప్రజల మధ్య ఐక్యత, సౌహార్దం పెంపొందిస్తూ, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా సమాజం శాంతి, సమృద్ధి వైపు సాగుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, రామ భక్తులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు

## సీత - రాముల వారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ మార్చ్ 27 ( వార్త వేదిక సూర్య ):-





శ్రీరామ నవమి సందర్భంగా సీత - రాముల వారి కళ్యాణ కార్యక్రమం చందంపేట మండల పరిధిలోని గాగిల్ల పురం లో కొలువైన సీత రాముల కళ్యాణం రామాలయశీ వారి ఆలయంలో కళ్యాణం నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారికి బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ తలంబ్రాలు సమర్పించారు

అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో గాగిల్ల పురం బి ఆర్ ఎస్ సర్పంచ్ కట్రావత్ హరి నాయక్ ప్రజలు భక్తుల తదితరులు పాల్గొన్నారు

# మార్కండేయ నగర్‌లో కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం!






మైలర్ దేవ్ పల్లి, మర్చి 27 ( వార్త వేదిక సూర్య ) :

ఆధ్యాత్మికతకు నిలయంగా మారిన కాటేదాన్ డివిజన్, మార్కండేయ నగర్ కాలనీలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుక భక్తుల పాలిట ఒక కనువిందుగా నిలిచింది. లోక కల్యాణం కోసం జరిగిన ఈ దివ్య క్రతువులో కాలనీ వాసులందరూ ఏకమై భక్తిపారవశ్యంలో మునిగితేలారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య సీతారాముల కల్యాణాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాములవారి (వరుడి) తరపున పగిడిమర్రి సూర్యనారాయణ - ఉమాదేవి దంపతులు కల్యాణ కర్తలుగా వ్యవహరించగా, సీతాదేవి తరపు వారు కూడా సంప్రదాయం తప్పకుండా అన్ని పూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. కల్యాణం అనంతరం భక్తులందరికీ భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమం కాలనీలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపడమే కాకుండా, ప్రజల మధ్య ఐక్యతను చాటిచెప్పింది. శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణ, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్, వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కోట శ్యామ్ కుమార్, ఏర్వ సత్యనారాయణ, గద్దె యాదగిరిలు ఈ వేడుకను దగ్గరుండి పర్యవేక్షించారు. శిరం దాస్ నరేందర్, వర్కల చందు, క్తైరం కొండ శంకర్, తిరునగర్ గోపాల్, తిరునగర్ లక్ష్మణ్, ముషం నరేష్ తదితరులు తమ వంతు సహకారాన్ని అందించారు. నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్, పిస్కె భాస్కర్, యాదగిరి భాస్కర్, మధు గౌడ్, మహేష్ గౌడ్, బనానోల శివ, యూగేందర్, శివ, పిస్కే అంబదాస్, గుత్తి పాండు, నరసింహ పాల్గొన్నారు

# రూ. 4 కోట్ల పార్కు స్థలంపై కబ్జాకోరలు!





### మట్టి పోసి మాయం చేసేందుకు మాఫియా యత్నం

### హైడ్రా.. నిద్రపోతున్నారా? - ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి నిప్పులు



మైలర్ దేవ్ పల్లి, మర్చి 27 ( వార్త వేదిక సూర్య ) :

ప్రజా అవసరాల కోసం కేటాయించిన పార్కు స్థలాలపై కబ్జాదారుల కన్ను పడింది. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని మట్టి పోసి మాయం చేసేందుకు యత్నిస్తున్నా.. అధికారులు పట్టించు కోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. రాజేంద్రనగర్ జోన్, మైలార్ దేవ్‌పల్లి పరిధిలోని టి.ఎన్.జి.ఓ.ఎస్ కాలనీలో సుమారు 1200 గజాల పార్కు స్థలాన్ని కొందరు అక్రమా ర్కులు కబళించేందుకు సిద్ధమయ్యారు.

**అర్ధరాత్రి అక్రమం.. పగలు మాయం!**

టి.ఎన్.జి.ఓ.ఎస్ కాలనీలోని సర్వే నంబర్ 156/1/2లో గత లేఅవుట్ ప్రకారం కేటాయించిన ఈ పార్కు స్థలం విలువ సుమారు రూ. 4 కోట్లు. కాలనీవాసులకు ఊపిరిగా ఉండాల్సిన ఈ ఖాళీ స్థలాన్ని, కొందరు భూబకాసురులు రాత్రికి రాత్రే మట్టి పోసి చదును చేస్తున్నారు. అసలు అక్కడ పార్కే లేదనేలా రికార్డులను, ఆనవాళ్లను తుడిచేసే కుట్ర జరుగుతోందని ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మండిపడ్డారు. హైడ్రా ఎక్కడ? అధికారుల మౌనం వెనుక మర్మమేంటి?

చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పడిన హైడ్రా మరియు స్థానిక జిహెచ్ఎంసి అధికారులు ఈ వ్యవహారంపై ఎందుకు మౌనంగా ఉన్నారని జైపాల్ రెడ్డి ప్రశ్నించారు. కళ్లముందే భూమి కబ్జాకు గురవుతుంటే కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారని, కనీసం హద్దులు ఏర్పాటు చేయడంలో కూడా అధికారులు విఫలమయ్యారని ఆయన ధ్వజమెత్తారు. వెంటనే కబ్జా యత్నాలను అడ్డుకుని, అక్రమంగా పోసిన మట్టిని తొలగించాలి. పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి హద్దులు ఖరారు చేయాలి.

# పాత కక్షలతో యువకుడిపై కత్తిపోటు

### నిందితుడు అరెస్ట్

### మైలార్‌దేవపల్లి పోలీసుల చర్య.. నిందితుడి రిమాండ్






మైలర్ దేవ్ పల్లి, మర్చి 27 ( వార్త వేదిక సూర్య ) :

పాత కక్షలను మనసులో పెట్టుకుని ఒక యువకుడిపై కత్తితో ప్రాణాంతక దాడికి పాల్పడ్డ ఘటన మైలార్‌దేవపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కటకటాల్లోకి నెట్టారు. స్థానిక వాంబే కాలనీకి చెందిన పి. మన్యం (45) అనే వ్యక్తి మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున సుమారు 3:30 గంటల సమయంలో మన్యం తన ఇంట్లో నిద్రిస్తుండగా, అతని కుమారుడు రఘుపతి (22) స్నేహితుడు వచ్చి రఘుపతిపై దాడి జరిగినట్లు సమాచారం అందించాడు. దీంతో కంగారుపడ్డ తండ్రి వెంటనే టి.ఆర్.జి. ఆసుపత్రికి చేరుకోగా, అక్కడ రఘుపతి మెడపై తీవ్రమైన కత్తిపోటు గాయంతో రక్తస్రావం అవుతూ కనిపించాడు.గతంలో జరిగిన కొన్ని గొడవల కారణంగా వివేక్ అనే యువకుడు రఘుపతిపై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే ముందస్తు పథకం ప్రకారం రఘుపతిని లక్ష్యంగా చేసుకుని, కత్తితో మెడపై విచక్షణారహితంగా దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడ్డ రఘుపతి ప్రస్తుతం ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందు తున్నాడు. బాధితుడి తండ్రి ఫిర్యాదు మేరకు మైలార్‌దేవపల్లి పోలీసులు సి ఆర్. నెం. 277/2026 కింద కేసు నమోదు చేశారు. రాజేంద్రనగర్ జోన్ డిసిపి పర్యవేక్షణలో రంగంలోకి దిగిన పోలీసులు, గాలించి నిందితుడు వివేక్ మండల్ (23) ను అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి దాడికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి జ్యుడిషియల్ కస్టడీ విధించినట్లు పోలీసులు తెలిపారు.

# అనంత విశ్వంలో సుమధుర పదం శ్రీరామ నామం



### -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మార్చి 27 వార్త వేదిక సూర్య):-

అనంత విశ్వంలో సుమధుర పదం శ్రీరామ నామమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. దేవరకొండ మండలం ఇ ద్దంపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల కల్యాణం చూసి తరించిన వారి జన్మ సార్థకం అవుతుందన్నారు. సీతారాముల అనుగ్రహంతో సర్వదోషాలు తొలగిపోతాయని అన్నారు. సీతారాముల జీవితం ఆదర్శప్రాయమైందని అన్నారు. నిజాయితీ, సన్మార్గానికి నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల నుంచి వైదొలగిన తర్వాత జరుపుకుంటున్న పెద్ద పండుగల్లో ఇదొకటని అన్నారు. శ్రీరామచంద్రుడి జన్మదినమైన ఛైత్రశుద్ధ నవమి హిందువులకు అత్యంత విశేషమైన పండుగ. ప్రతి ఇంట్లో ఈ వేడుకను జరుపుకుంటారని అన్నారు. శ్రీరామచంద్రస్వామి మధ్యాహ్నం అభిజిత్ ముహూర్తంలో జన్మించాడు. సత్యమార్గాన్ని అనుసరిస్తూ తండ్రి ఆదేశాన్ని పాటించిన రాముడు ఎన్నో కష్టాలు పడ్డాడు. పద్నాలుగేండ్ల పాటు అడవుల్లో ఉన్న తర్వాత అయోధ్య చేరుకున్నాడు. అప్పుడు జరిగిన శ్రీరామ పట్టాభిషేకం చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని భక్తులు భావిస్తారు. శ్రీ సీతారాముల కల్యాణం జరిగింది కూడా ఇదే రోజే కావడం విశేషం. అందుకే శ్రీరామ నవమి నాడు ఎంతో వైభవంగా సీతారాముల కల్యాణం జరుపుతారు. భక్తులకు పానకం, వడపప్పు పంచిపెడతారని అన్నారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలు భక్తి, శ్రద్ధలతో ఇంటిల్లిపాది శ్రీరామ నవమి వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, మాల్ రెడ్డి అనిత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నూతగంటి రఘు, పేర్ల యాదయ్య, కొమ్ము ఉదయ్, తదితరులు పాల్గొన్నారు



## సీత - రాముల వారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ మార్చి 27 (వార్త వేదిక సూర్య ):-



శ్రీరామ నవమి సందర్భంగా సీత - రాముల వారి కళ్యాణ కార్యక్రమం కొండమల్లే పల్లి మండల కేంద్రం సీత రాముల వారి ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారికి బి ఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ తలంబ్రాలు సమర్పించారు

అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో కొండ మల్లేపల్లి మండల ఆలయ పూజారులు కమిటీ సభ్యులు స్థానిక సర్పంచ్. మార్కెట్ కమిటీ చైర్మన్ వివిధ పార్టీల నాయకులు ప్రజలు భక్తుల తదితరులు పాల్గొన్నారు



శ్రీరామ నవమి సందర్భంగా సీత - రాముల వారి కళ్యాణ కార్యక్రమం దేవరకొండ పట్టణంలో లో కొలువైన సీత రాముల వారి ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారికి బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ పాల్గొన్నారు

అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తుల తదితరులు పాల్గొన్నారు

## కొండమల్లేపల్లి మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

### ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి పంది అనిల్

దేవరకొండ మార్చి 27 (వార్తా వేదిక సూర్య):-



కొండమల్లేపల్లి ప్రజలంతా శ్రీరామ నవమిని భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్ కొండ మల్లేపల్లి మండల కార్యదర్శి పంది అనిల్ ఆకాంక్షించారు. నవమి రోజున ప్రతి ఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన తెలిపారు.

సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించను న్నట్టు ఆయన తెలిపారు. కొండమల్లేపల్లి మండలం ప్రజలంతా సుఖ,సంతోషాలతో శ్రీరామనవమి జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు తున్నాను

# శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

**-లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనది**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ మార్చ్ 27 (వార్త వేదిక సూర్య):-

శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని కోదండ రామాలయంలో,4వ వార్డులో హరిహర దేవస్థానంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి రోజున ప్రతిఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన తెలిపారు.

సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించనున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి,గాజుల ఆంజనేయులుకౌన్సిలర్ పొట్ట మురళి,పొట్ట మధు,వనం జగదీశ్వర్,గాజుల రాజేష్, జింకల లింగయ్య, , పగిడిమర్రి నాగరాజు,హరిలాల్, పాత్లవాత్ లక్ష్మణ్,నేనావత్ నాగార్జున,జెల్ల అంజి, జింకల మధు,మొత్తిరామ్, సత్తయ్య, నర్సింహ, చారి, సంతోష్,తదితరులు పాల్గొన్నారు


# మోండా డివిజన్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

సికింద్రాబాద్, మార్చి 27(వార్త వేదిక సూర్య)

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మోండా మార్కెట్ డివిజన్ పరిధిలోని భక్త హనుమాన్ దేవాలయం వెస్ట్ మరేడ్పల్లి, టీచర్స్ కాలనీ పార్క్ ఈస్ట్ మారేడ్పల్లి, జూలమ్మ దేవాలయం రెజిమెంటల్ బజార్, కాశీ విశ్వనాథ ఆలయం రెజిమెంటల్ బజార్, శ్రీ భక్త హనుమాన్ సమాజం మనోహర్ థియేటర్, లక్ష్మీనారాయణ దేవాలయం మోండా మార్కెట్, మారుతి వీధి, శివాజీ నగర్, హైదర్ బస్తీ, ఉజ్జయిని మహంకాళి దేవాలయం పాలు చోట్ల ఘనంగా శ్రీరామనవమి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, లడ్డు, సాయి, రాహుల్ యాదవ్, నర్సింగ్, హరి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు





# ధర్మానికి ప్రతిరూపం శ్రీరామచంద్రుడు

**మాజీ శాసన సభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ , రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్**

దేవరకొండ మార్చి 27 ( వార్త వేదిక సూర్య):-

శ్రీరామ నవమి సందర్భంగా దేవరకొండ పట్టణం లోని సంజయ్ కాలనీ లోని హరిహర దేవాలయం లో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ , రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ గారికి ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికారు అనంతరం సీతారామ చంద్ర స్వామి కళ్యాణం లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి , జింకల లింగయ్య, జగదీశ్వర్, అంజి , నర్సింహ, సత్తయ్య ,కౌన్సిలర్లు పొట్ట మధు, పొట్ట మురళి , కేతావత్ హరిలాల్ నాయక్ , మోతీరామ్ నాయక్ , నాగార్జుననాయక్ , సూరి , మధు , నాగరాజు తదితరులు పాల్గొన్నారుచింతపల్లి మండలం మాల్ లో సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం - దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ మార్చి 27 (వార్త వేదిక సూర్య ):-

చింతపల్లి మండలం మొద్గుల మల్లేపల్లి గ్రామంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఘనంగా ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా గ్రామీణ యువతకు తమ ప్రతిభను ప్రదర్శించే మంచి వేదిక లభిస్తుందని, ప్రభుత్వం కూడా క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు

అలాగే శ్రీరామ నవమి పర్వదినం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్లకు శుభాకాంక్షలు తెలియజేసి, క్రీడాస్ఫూర్తితో పోటీలు నిర్వహించాలని సూచించారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మండల అధ్యక్షులు నాగభూషణం, ముచర్ల గిరి, వెంకటయ్య గౌడ్, రవిశంకర్ రెడ్డి, హరినాయక్, జంగిటి నర్సింహా, మల్లేష్ యాదవ్, నగేష్, మండల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# వీధి కుక్కల నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి

**సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కుక్కల దాడిలో కనుగొడ్డు పోగొట్టుకున్న బాలుడికి 10 లక్షలు చెల్లించాలి**

యాదాద్రి భువనగిరి మార్చి 27 వార్త వేదిక సూర్య




భువనగిరి పట్టణంలో వీధి కుక్కల బెడద ప్రతి కాలనీలో వీధి కుక్కలు కోతులు తో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు . శుక్రవారం పాలకులు అధికారులు పట్టణ ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తూ కుక్కలకు కోతులకు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు వచ్చిన అధికారులు పాలకులు, ప్రజలపై నిర్లక్ష్యం వయిస్తున్నారని ఆయన తెలిపారు. నాయకులు ఎన్నికల ముందు వాట్సాప్ లలో నాయకులు కుక్కలను పడుతున్నట్టుగా పోజులిచ్చిరతప్ప ఎక్కడి కుక్కలు అక్కడనే ప్రజల మధ్యలో తిరుగుతున్నా పట్టించుకున్న నాయకులే లేరు మొన్న ఎన్నికల ముందు కూడా కుక్కలను కోతల నుండి ప్రజలను కాపాడుతామని పాలకులు ప్రజలకు హామీలు ఇచ్చారు అయినా కుక్కలకు కోతులకు సంతాన ఉత్పత్తి కాకుండా వ్యాక్సిన్సు కరిచిన వ్యాక్సిన్సు మందులు ఇవ్వాలని సిపిఐఎం పట్టణ కమిటీ డిమాండ్ చేస్తుంది ప్రజలన కోతులు కుక్కలు కరిచిన ప్రభుత్వమే వైద్యం చేయిస్తూ కనుగుడ్డు చూపు పోడగొట్టుకున్న ఆ బాలుడికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని మరియు బాలునికి మంచి రెసిడెన్షియల్ స్కూల్లో విద్యను అందించాలని కోరుతున్నాం వారం రోజులలో కోతులను కుక్కలను పురవీధుల నుండి వేరువేయాలని డిమాండ్ చేస్తున్నాం తారకరామ నగర్ ఆర్ బి నగర్ పునరావతం కాకుండా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. లేనియెడల సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున మున్సిపల్ ఆఫీసు ముందు ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.



# అమ్మపల్లిలో వైభవంగా సీతారాముల కల్యాణం

**స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 27 ( వార్త వేదిక సూర్య )

చారిత్రాత్మక అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయం భక్తుల జయజయధ్వానాల మధ్య పులకించింది. శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో వెలసిన ఈ పురాతన ఆలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన 'శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం' కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సంప్రదాయాల ప్రకారం ఆయన సీతారామచంద్రులకు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. మహిమా న్వితమైన అమ్మపల్లి క్షేత్రంలో స్వామివారి కల్యాణాన్ని వీక్షించడం నా పూర్వజన్మ సుకృతం. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ శ్రీరామచంద్రుడిని ప్రార్థించాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# శ్రీరామనవమి మహోత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ కూడా

సికింద్రాబాద్, మార్చి 27(వార్త వేదిక సూర్య)



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో మరియు పలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాల్లో మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల దివ్య కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ మహోత్సవాల్లో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి కళ్యాణోత్సవాన్ని వీక్షిస్తూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు,ప్రజలు పాల్గొన్నారు

# వర్కాల గ్రామ రైతులకు నష్టపరిహారం పంపిణీ



**- చెక్కులను పంపిణీ చేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

దేవరకొండ మార్చి 27 (వార్త వేదిక సూర్య ):-

చింతపల్లి మండలం వర్కాల గ్రామంలో శివన్నగూడెం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహార చెక్కులను శుక్రవారం రోజు న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పంపిణీ చేశారు చింతపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్కాల గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 73 పరిధిలో భూములు కోల్పోయిన 15 మంది రైతులకు మొత్తం రూ. 3 కోట్ల 4 లక్షల 50 వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తోందని, భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా నష్టపరిహారం అందిస్తున్నామని తెలిపారు. రైతులు అందుకున్న నష్టపరిహారాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని తమ కుటుంబ భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని సూచించారు దేవరకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి అయితే వ్యవసాయం అభివృద్ధి చెందడంతో పాటు ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆయన పేర్కొన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రాజెక్టుల కారణంగా భూములు కోల్పోయిన రైతులకు పునరావాసం కల్పించడంతో పాటు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుతో పాటు డిండి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు శాశ్వత సాగునీటి సదుపాయం కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి ఎమ్మార్వో విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణం, నాయకులు ముచ్చర్ల గిరి, పవన్, వెంకటయ్య గౌడ్, చింతపల్లి సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్, వర్కాల సర్పంచ్ కుర్మేటి పుష్పలత ప్రశాంత్, రైతులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# బంజార భవన్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ మార్చ్ 27 ( వార్త వేదిక సూర్య ):-

కొండమల్లెపల్లి మండల కేంద్రంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న బంజార భవన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శుక్రవారం రోజు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజార సమాజానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బంజార భవన్ నిర్మాణం ద్వారా బంజార సమాజానికి చెందిన ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూల వేదికగ మారనున్నదని పేర్కొన్నారు దేవరకొండ నియోజకవర్గంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రత్యేకంగా గిరిజన మరియు పేద వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి తగిన మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని అభివృద్ధి దిశగా



తీసుకెళ్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్ నాయక్, టీపీసీసీ మెంబర్ మరియు పీఏసీఎస్ ఛైర్మన్ డాక్టర్. వేణుందర్ రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు డా. వేమన్ రెడ్డి, బంజార సంఘం అధ్యక్షుడు లాలు నాయక్, కార్యదర్శి సురేష్ నాయక్, బంజార నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంబేత్కర్ జయంతి బహిరంగ సభ వాల్ పోస్టర్ విడుదల

మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-

ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండల పరిధిలో అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లో జరుగబోయే భారీ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ని జిల్లా గంధమల్ల లింగస్వామి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి కత్తుల కాన్షీరాం హాజరు కావడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి మరియు బీఎస్పీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బహిరంగ సభకు వేలాదిగా హాజరై విజయవంతం చేయగలరు. మన బతుకులు మారాలంటే బహుజనుల పైన జరిగే దాడులు అత్యాచారాలు ఆగాలంటే బీసీ లకు జనాభా దామాషా పరంగా భాగం రావాలంటే బీఎస్పీ అధికారం లోకి రావాలి. దానికోసం పార్టీశ్రేణులు



సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా ఇంచార్జి కొంగరి పెరియార్, నియోజకవర్గ ఇంచార్జి గడ్డం వీరస్వామి, నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం శ్రీకాంత్, జామ కరుణాకర్,రాజు, ఉమేష్, రాకేష్, రాజు మంగళ్ సింగ్, నరేష్ రావు తదితరులు పాల్గొన్నారు

సంచిక: 301 | వార్త వేదిక సూర్య | హైదరాబాద్ శనివారం, మార్చి 28, 2026




## జల్‌పల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు

మైలర్ దేవ్ పల్లి, మర్చి 27 ( వార్త వేదిక సూర్య ) :
శ్రీరామ కాలనీలోని పోచమ్మ దేవాలయం సమీపంలో కాలనీవాసుల ఆధ్వర్యంలో చలివేంద్ర కార్యక్రమాన్ని గణపతి చించోలే ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజలకు తాగునీరు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, పోచమ్మ ఆలయం పరిసరాల్లో కొంతకాలంగా చెత్త వేయడం వల్ల ప్రాంతం అస్వచ్ఛంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు.

జల్‌పల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల సహకా రంతో చలివేంద్రం ఏర్పాటు చేసి, ప్రజల దాహార్తిని తీర్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ చించోలే, మారిపల్లి రవీందర్, మారిపల్లి సూర్యకిరణ్, మారిపల్లి మోక్షిత్, మారిపల్లి ప్రణీత్, సంతోష్ పాటిల్, మదన్ పాటిల్, దామోదర్, మల్లేష్, పుట్ట బాబు, అభిషేక్ (మెకానిక్),సంగమేశ్వర్, కుమార్ (జల్‌పల్లి సూపర్వైజర్), నరేందర్, గుర్రం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

సికింద్రాబాద్, మార్చి 27(వార్త వేదిక సూర్య)



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం బౌద్ధనగర్ డివిజన్ పలు చోట్ల ఆర్య వైశ్య సంఘం ఆర్గనైజర్ చైర్మన్ కోట శ్రీనివాసరావు అధ్యక్షులు విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా శ్రీరామనవమి మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జంకి రాజేష్ పలువురు పార్టీ నేతలతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థా ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు వి.శ్రీనివాస్, ఎస్ మధు, బి.కృష్ణ, టి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు


సికింద్రాబాద్, మార్చి 27 (వార్త వేదిక సూర్య)



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం బౌద్ధనగర్ డివిజన్ పలు చోట్ల అంగరంగ వైభవంగా శ్రీరామనవమి మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జంకి రాజేష్ పలువురు పార్టీ నేతలతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థా ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాక సాయి, విజయ్, బాలాజి, యాదిరెడ్డి, శంకర్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు

# కనులపండువగా శ్రీ సీతారామ కల్యాణం





- అయోధ్యానాథ్ మందిరంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ
- పరశురామ క్షేత్ర భస్మం, భద్రాచలం తలంబ్రాల పంపిణీ

మైలర్ దేవ్ పల్లి, మర్చి 27 ( వార్త వేదిక సూర్య ) :
భాగ్యనగర్ శాస్త్రిపురంలోని అయోధ్యానాథ్ మందిరం శుక్రవారం ఆధ్యాత్మిక శక్తి, భక్తి మరియు ఆనందాల సమ్మేళనంగా మారింది. శ్రీ సీతారామ కల్యాణం మరియు జన్మోత్సవ వేడుకలు కేవలం ఒక ఆచారంలా కాకుండా, మన సంస్కృతీ సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పేలా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ప్రధాన ఘట్టమైన సీతారామ కల్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీతామ్మ వారి తరపున ఒక పుణ్య దంపతులు, శ్రీరామ చంద్రమూర్తి వారి తరపున మరో పుణ్య దంపతులు ప్రతినిధులుగా కూర్చొని, వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా ఈ కల్యాణ క్రతువును జరిపించడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పురోహితులు ఆచార్య ప్యారక యశస్వి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుక భక్తులలో దైవానుభూతిని కలిగించింది.

ఈ ఉత్సవానికి పలువురు ప్రముఖ వక్తలు, ఆధ్యాత్మిక వేత్తలు హాజరై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీరాముడి జీవితం మానవాళికి ఆదర్శప్రాయం. సీతారాముల కల్యాణం కేవలం దైవిక వివాహం మాత్రమే కాదు, అది లోక కల్యాణానికి ప్రతీక. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ రామాయణంలోని నీతిని, ధర్మాన్ని అలవర్చుకోవాలి అని పిలుపునిచ్చారు. భక్తి ఉన్నచోట శాంతి, సేవ ఉన్నచోట దైవ అనుగ్రహం తప్పకుండా ఉంటాయని వారు స్పష్టం చేశారు. తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, అలంకరణలు, నిషా చూర్ణోత్సవం, గోపూజ, విశ్వక్సేన ఆరాధన వంటి పూజలు భక్తిని పెంపొందించాయి.

# మైలార్‌దేవ్‌పల్లిలో కన్నులపండువగా సీతారాముల కళ్యాణం



ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



మైలర్ దేవ్ పల్లి, మర్చి 27 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం లక్ష్మీగూడ, మధుబన్ కాలనీలతో పాటు పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. లక్ష్మీగూడలోని శ్రీ మల్లన్న స్వామి దేవాలయం, మధుబన్ కాలనీలోని రామాలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల్లో శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని ఆలయాల్లో స్వామివారి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగడం సంతోషదాయకమన్నారు. ఆ పరంధాముని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రాష్ట్రం పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆయన కోరుకున్నారు.

# మైలార్‌దేవ్‌పల్లిలో పేకాట రాయుళ్ల గుట్టురట్టు

- 9 మంది అరెస్ట్
- బాబుల్‌రెడ్డి నగర్‌లో పోలీసుల మెరుపు దాడి
- రూ. 42,460 నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం



మైలర్ దేవ్ పల్లి, మర్చి 27 ( వార్త వేదిక సూర్య )
మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో తొమ్మిది మంది వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. బాబుల్‌రెడ్డి నగర్‌లోని ఒక ఇంట్లో కొందరు వ్యక్తులు జూదం (పేకాట) ఆడుతున్నారని పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు మైలార్‌దేవ్‌పల్లి ఎస్సై పి. విశ్వనాథ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సదరు నివాసంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. దాడి సమయంలో పేకాట ఆడుతూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ తొమ్మిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి కింది వాటిని స్వాధీనం చేసుకున్నారు. నగదు రూ. 42,460/-,మొబైల్ ఫోన్లు 8, రెండు సెట్‌ల ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వ్యక్తులపై మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.



## గట్టుప్పల లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ఘనంగా సీతారామచంద్రస్వామి స్వామి వారి కల్యాణం,

గట్టుప్పల.మార్చి27.వార్త వేదిక సూర్య:
గట్టుప్పల మండల కేంద్రం లో పిల్లిగుండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని ఘనంగా సీతారామచంద్రస్వామి వారి కల్యాణం బ్రహ్మశ్రీ వెంకటరమణ శర్మ శివనందం ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణన్నీ తిలకించారు. కల్యాణ మహోత్సవం పాల్గొన్న లో మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ ఇరిగుదిండ్ల బాస్కర్ అశోక్, సర్పంచ్ నామని జగన్నాధం, ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య, కర్నాటి మల్లేశం దోర్నాల ఆంజయ్య భరద్వాజ్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను దేవస్థానం కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,దేవస్థానం అధ్యక్షుడు తిగుళ్ల ఈశ్వరప్ప, తీరందాసు చంద్రమోలి, చేరుపల్లి కృష్ణ, కర్నాటి సుధాకర్, సంగెపు అశోక్,బొల్లెపల్లి వెంకటేష్, అల్వాల్ రెడ్డి వావిల్లా వెంకటేశం,చిలువేరు అయోధ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పిల్లగుండ్ల సీతారామచంద్రస్వామి ఆలయానికి 50 వేలు విరాళం అందజేసిన ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ ఇరిగుదిండ్ల భాస్కర్

గట్టుప్పల.మార్చి27.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రం లోని పిల్లిగుండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం లో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని కల్యాణమహోత్సవనికి హాజరైన ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ ఇరిగుదిండ్ల భాస్కర్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధి కి రూ.50 వేల రూపాయలను విరాళం అందజేశారు, ఫౌండేషన్ చెర్మెన్ బాస్కర్ ను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం,ఫౌండేషన్ డైరెక్టర్ ఇరిగుదిండ్ల అశోక్,వార్డు సభ్యులు పున్న కిషోర్,కర్నాటి వెంకటేశం,నారని జగన్ చిలుకూరి ఆంజయ్య,తదితరులు పాల్గొన్నారు

# మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి





## నలగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.

ఘనంగా మహిళా దినోత్సవం

వివిధ రంగాలలో సేవలందిస్తున్న మహిళా ప్రముఖులకు సత్కారం

నలగొండ, టౌన్ మార్చ్ 27 /వార్త వేదిక సూర్య/
మహిళలు తాము ఎంచుకున్న రంగంలో విజయం సాధించడానికి పురుషులు తగిన ప్రోత్సాహం సహకారం అందించాలని నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో వాసవి క్లబ్ కె సి జి ఎఫ్ నల్గొండ, వాసవి క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రజలకు ఎంతో విలువైన సేవలు అందిస్తున్న మున్సిపల్ వర్కర్స్, ఆశా వర్కర్స్,హోంగార్డ్స్, షీ టీమ్స్, డాక్టర్స్, లాయర్స్ లతోపాటు ఇతర రంగాలలో సేవలు అందిస్తున్న మహిళ ప్రముఖులను శాలువాలతో సత్కరించి మేమంటోలు అందజేసి వారి సేవలను కొనియాడారు, నేడు మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు దూసుకుపోతున్నారన్నారన్నారు. మహిళలకు సహనం ఓర్పు ఎక్కువ అని కుటుంబ బాధ్యతలతో పాటు ఇతర బాధ్యతలను సక్రమంగా నెరవేస్తూ సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటున్నారని అన్నారు. ప్రతి మగాడి విజయం వెనుక మహిళ ఉంటుందని ఆకాశంలో సగం భూదేవిలో సగం మహిళని మహిళలను గౌరవిస్తే మంచి జరుగుతుందన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104 ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్ వీరేల్లి సతీష్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో 48 డివిజన్ కార్పొరేటర్ యామా కవితా దయాకర్ తో పాటు పలువురు మహిళ కార్పొరేటర్లు, వాసవి క్లబ్ స్ఫూర్తి అధ్యక్షురాలు మిట్టపల్లి సంతోషి,కార్యదర్శి మురారి శెట్టి నందిని, కోశాధికారి తాడిచెట్టి విజయ, వాసవి క్లబ్ కెసిజిఎఫ్ నల్గొండ అధ్యక్షుడు మిట్టపల్లి వాత్సవ్, కార్యదర్శి మురారిశెట్టి శంకర్, కోశాధికారి తాడిచెట్టి సంతోష్, తో పాటు వివిధ హోదాలలో ఉన్న వాసవి క్లబ్ సభ్యులు కోటగిరి రామకృష్ణ,మిట్టపల్లి రామన్న, తాళ్లపల్లి రాము, నూనె కిషోర్ కుమార్ ,, నల్గొండ సంతోష్,వనం గోపికృష్ణ, వీరయ్య. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మి డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ రాగ మాలిక, డాక్టర్ సంతోషి, తోపాటు వివిధ వాసవి క్లబ్ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోత్కూరులో వైభవంగా రాములోని కళ్యాణం



**మోత్కూరు, మార్చి 27 (వార్తా వేదిక సూర్య ):** శ్రీరామనవమి వేడుకలను మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కళ్యాణ మహోత్సవంలో భాగంగాశుక్రవారం సీతారాముల దేవతలను స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి ప్రారంభమైన ఊరేగింపు రాముని ఆలయం వరకు డప్పు చప్పుళ్ళు, మహిళల కోలాటాలు డీజే సందడితో ఆలయ ప్రాంగణంలోకి తీసుకొచ్చారు.పట్టణ ప్రజలంతా ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అర్చకులు పారునంది సూరిబాబు,హరిబాబు శర్మ ఆధ్వర్యంలో వేధామంత్రాల మధ్య కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న,కౌన్సిలర్లు పన్నాల శ్రీవిద్య, కారుపోతుల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, భక్తులు మొగులపల్లి సోమయ్య,ఎడ్ల శ్రీనివాస్ బందేల రవి, బండారు ప్రసాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు .

## నేచరల్, ఆర్గానిక్ ఫార్మింగ్ జాతీయ సెమినార్‌లో మిత్ర ఫౌండేషన్ కు అరుదైన గౌరవం



**మోత్కూరు, (అడ్డగూడూరు) మార్చి 27 (వార్తా వేదిక సూర్య) :** సహజ వ్యవసాయాన్ని నిరంతరం రైతులను ప్రోత్సహించడం వల్ల తనకు జాతీయ ఛాంపియన్ ఫార్మర్, నేచరల్ ఫార్మింగ్ పురస్కారం, ప్రత్యేక సర్టిఫికెట్ ను అందజేసినట్లు అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు నిమ్మల రామచంద్రయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25, 26 న మహారాష్ట్రలోని నాగపూర్ లో నేషనల్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ , నేచరల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సెమినార్ కు దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి ఆదర్శ రైతులను, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న రైతులు పాల్గొన్నారని పేర్కొన్నారు. సహజ వ్యవసాయం ప్రోత్సహించిన తన శ్రమ గుర్తింపుగా నేచురల్ ఫార్మింగ్ ఆల్ ఇండియా డైరెక్టర్ , రాజపూట్ రీజినల్ డైరెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందజేశారని అన్నారు. సహజ వ్యవసాయాన్ని పెంపొందించుటకు జిల్లాలో రైతులందరిని చైతన్యం చేస్తానని, ఈ ప్రధానం మరింత బాధ్యత పెంచిందని హర్షం వ్యక్తం చేశారు. తనను గుర్తించి అవార్డు ప్రధానం చేసిన నేచురల్ ఫార్మింగ్ నిర్వాహకులకు రామచంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## కొండపైన వైభవంగా సీతారాముల కళ్యాణం





**యాదగిరిగుట్ట మార్చి 27 ( వార్త వేదిక సూర్య) :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం) నందు సీతారామచంద్ర స్వామి వారి వసంత నవరాత్రోత్సవములలో భాగంగా శివాలయం ప్రధానార్చకులు నరసింహ రామ శర్మ ఆధ్వర్యంలో పునర్వసు నక్షత్రంలో అభిజిత్ ముహూర్తంలో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో భవాని శంకర్,చైర్మన్ నరసింహమూర్తి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.స్వామివారి కళ్యాణ ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఆలయ అధికారులు కళ్యాణానికి ఎలాంటి ఆటంకం లేకుండా భక్తులకు సౌకర్యాలను,చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు.శాస్త్రోక్తంగా నిర్వహింపబడిన సీతారాముల కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామివారి ఆశీస్సులను పొందారు.ఈ కార్యక్రమంలో ప్రధాన పురోహితులు నాగరాజు శర్మ, శివాలయం అర్చకులు, నరసింహమూర్తి,సాయికృష్ణ, శ్రీనివాస శర్మ,ఏఈఓ రఘు నవీన్ కుమార్ సూపరింటెండెంట్, సురేందర్ రెడ్డి, ఎస్పీఎఫ్ సిఐ శేషగిరిరావు,ఏఎస్ఐ మాణిక్ ప్రభు,ఈవో సిసి నగేష్,లున్నారు.

## కోళ్ల పడకల్‌లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**మహేశ్వరం,మార్చి 27, ( వార్త వేదిక సూర్య) :** మహేశ్వరం మండల పరిధిలోని కోళ్ల పడకల్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ వేడుకలో భాగంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. గ్రామంలోని శాంతి, సౌభ్రాతృత్వం, శ్రేయస్సు కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ ఆవుల మల్లేష్, మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, సంగెం భాస్కర్ గౌడ్, బండ బిక్షపతి, ఎర్ర పాండు, జాల కృష్ణ తదితరులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించి, సామూహికంగా భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# తాజ్ పూర్‌లో ఘనంగా 'శ్రీరామనవమి' వేడుకలు

- జరిపించిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్
- అంగరంగ వైభవంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం



**యాదాద్రి భువనగిరి, మార్చి 27 (వార్తవేదిక సూర్య ):** తాజ్ పూర్ లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయం లో ముత్యాల పందిరిలో, మామిడి తోరణాలు, పూల మాలల అలంకర ణలతో ఎంతో సుందరంగా ముస్తాబు చేసి,భువి నుండి దివికి దిగివచ్చారా అన్న విధముగా, పురోహితుల వేద మంత్రాలతో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం గ్రామ ప్రజలందరి సమక్షంలో అంగరంగ వైభవంగా, ఎంతో కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు శ్రీ సీతా రాముల దివ్య ఆశీస్సులు తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.. తదుపరి గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ గారు మరియు పాలకవర్గం ఏర్పాటు చేసిన 'అన్న ప్రసాద వితరణ' కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది..ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు, పల్లెపాటి క్రిష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు,షేక్ అహ్మద్, మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామంలో ని అన్ని యూత్ ల యువకులు, మహిళ లు, గ్రామ ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొనడం జరిగింది...



## సిసి రోడ్లు పనులను పరిశీలించిన సర్పంచ్ సత్యనారాయణ



**రామన్నపేట, మార్చి 27(వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలో ఎన్ఆర్జీఎస్ నిధులతో నూతనూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ శుక్రవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆశీస్సులతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామంలో అన్ని వీధుల్లో రాబోయే రోజుల్లో సీసీ రోడ్లు నిర్మించేలా కృషి చేస్తామని తెలిపారు. ఎన్ఆర్జీఎస్ ద్వారా మంజూరైన రూ.35 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు వివరించారు. పట్టణానికి అధిక నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే వేముల వీరేశంకు సర్పంచ్, పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో డ్రైనేజ్, వీధి దీపాలు, పరిశుభ్రత, రోడ్లకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి పౌరుడు బాధ్యతయుతముగా నడుచుకున్నప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## టెండర్‌ను తక్షణమే రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం

- బిఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి



**యాదగిరిగుట్ట , మార్చి 27 ( వార్త వేదిక సూర్య ) :** యాదగిరిగుట్ట దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన ఓ టెండర్ దేవస్థానానికి తీవ్ర నష్టం జరిగేలా ఉందని తక్షణమే ఈ టెండర్ ను రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో శుక్రవారం యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భవాని శంకర్ కు వినతి పత్రం అందజేశారు. కొండ కింద లక్ష్మీ పుష్కరిణి వద్ద 9, 10 నెంబర్లు గల దుకాణాలలో కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్, బనియన్స్, టవల్స్ విక్రయించేందుకు ఇటీవల ని ర్వహించిన టెండర్ ను టెండర్ దారులు సిండికేట్ గా మారి తక్కువ మొత్తంలో దక్కించుకున్నారని పాపట్ల నరహరి ఆరోపించారు. గతంలో కంటే 75% తగ్గించి తక్కువ మొత్తానికి అద్దెకు ఇవ్వడం వల్ల దేవస్థానం నష్టపోతుందని అన్నారు. దీనివల్ల గతంలో కంటే దేవస్థానానికి తక్కువ ఆదాయం వచ్చి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. దీనిపై విచారణ జరిపి ఆ టెండరును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ మేరకు దేవస్థానం ఈవో భవాని శంకర్ కు వినతి పత్రం సమర్పించగా ఆయన దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు దేవపూజ అశోక్, మోతే నరసింహ , మిట్ట వెంకటేష్, మోతే బాలు , సర్దార్ , మోతే విజయ్ , కంసాని స్వామి, మోతే శంకర్, రేఖల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగాశ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం



**రామన్నపేట,మార్చి 27(వార్తా వేదిక సూర్య ) :** రామన్నపేట మండలం బొంగరం గ్రామంలో అంగరంగ వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఉదయం రామా లయంలో గణపతి హోమం రేణుక ఎల్లమ్మ తల్లికి టెంకాయల సమర్పణ బొడ్రాయి పూజా కార్యక్రమాలు అనంతరం హోమం కార్యక్రమం చేపట్టి స్వామివారి ఎదురుకోలు కార్యక్రమం చేసుకుని సీతారామ చంద్రస్వామి ముత్యాల పందిరిలో సుధా రామచ'ంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు, అనంతరం గ్రామంలోని 1993 /94 ఏడవ తరగతి బ్యాచ్ చేత అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు దేవాలయ ప్రాంగణంలో శ్రీరామ శ్రీరామ నామస్మరణం మారుమోగింది భక్తిశ్రద్ధలతో మహిళలు గ్రామ పెద్దలు యువత భారీ ఎత్తున పాల్గొని స్వామి వారి కల్యాణ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, గ్రామ ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్ యాదవ్, వార్డ్ మెంబర్స్, గోగు ప్రమీల రమేష్ యాదవ్, కనుకు మల్లేశం, మేడి ఆంజనేయులు, కడారి పావని పాపయ్య, వనం అండాలు యాదగిరి, గ్రామ మాజీ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్, అడ్వకేట్ కందగట్ల శ్రీనివాస్, కునూరు శ్రీనివాస్ గౌడ్, తెలుసూరి మల్లేష్ యాదవ్, గోగుమధు యాదవ్, గోగు సత్యనారాయణ యాదవ్, బద్దుల మహేష్ యాదవ్, అంతటి మల్లేశం గౌడ్ అంతటి మల్లేష్ గౌడ్, వనం నరసింహ, గండూరి వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి రాజు, మేడి కృష్ణ,చెరుకు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపుల పెరుగుదలపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం

▸▸ సామాజిక కార్యకర్త కందుకూరి సోమన్న



**గుండాల, మార్చి 27 (వార్తవేదిక సూర్య ):** శుక్రవారం గ్రామీణ ప్రాంతాల్లో అనధికారికంగా నడుస్తున్న బెల్ట్ షాపులు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని, కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తున్నాయని ఆయన అన్నారు.యువత చేతిలో మద్యం సీసా కాదు, భవిష్యత్తును తీర్చిదిద్దే విద్య ఉండాలి" అని సోమన్న స్పష్టం చేశా రు. గ్రామాల్లో బెల్ట్ షాపులు రాత్రివేళల్లో ఎక్కువగా కార్యకలా పాలు సాగిస్తూ, చిన్న వయస్సు వారికీ సులభంగా మద్యం అందుబాటులో ఉంచుతున్నాయని ఆయన ఆరోపిం చారు. దీని వల్ల చదువులపై ప్రభావం పడటమే కాకుండా, కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయని ఆయన విమర్శిం చారు. బెల్ట్ షాపులపై ప్రత్యేక దళాలు ఏర్పాటు చేసి, కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో శాంతి, భద్రత కాపాడాలంటే ముందుగా ఈ అక్రమ మద్యం విక్రయాల ను పూర్తిగా అరికట్టాలని సూచించారు.అలాగే యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యా మరియు ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు, అధికారులు, సామాజిక సంస్థలు కలిసి పని చేయాలని అన్నారు. బెల్ట్ షాపుల నిర్మూలనతోనే గ్రామాల్లో సానుకూల మార్పు సాధ్యమని కందుకూరి సోమన్న స్పష్టం చేశారు.

## చేతిపంపు చెడింది.. నీటి కొరత ఏర్పడింది



**మోత్కూరు, మార్చి 27 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అంగడి బజార్ లో ఉన్నా చేతిపంపు గత కొంతకాలం నుంచి రిపేర్ లో ఉండటంతో ఆ కాలనీ వాసులకు నీటి సమస్య ఏర్పడింది.ఈ విషయంపై ఆ కాలనీవాసులు గతంలో మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకపోయినప్పటికీ సమస్య పరిష్కారం నోచుకోకపోవడంతో అక్కడి ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. అసలే వేసవికాలం నీటి సమస్య త్రీవంగా ఉందని ఆ కాలనీ వాసులు తెలిపారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,నూతన పాలకవర్గం ఈ చేతి పంపు స్థలంలో కొత్తగా బోర్ వేసి మంచినీటి ట్యాంక్ నిర్మించాలని ఆ కాలనీ వాసులు కోరుతున్నారు.

## ప్రముఖ పర్యావరణవేత్త దుస్తుల సత్యనారాయణ సృష్టించిన అడవిని సందర్శించిన డిగ్రీ కళాశాల విద్యార్థులు




**రామన్నపేట, మార్చి 27 ( వార్త వేదిక సూర్య ) :** భారత ప్రభుత్వ అటవీ, పర్యావరణ మరియు వాతావరణ మార్పుల శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ సహకారంతో నిర్వహిస్తున్న ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం లో భాగంగా, రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకులు 52 మంది విద్యార్థులతో కలిసి సూర్యాపేట జిల్లా చివ్వెంల సమీపంలో ఉన్న ప్రముఖ పర్యావరణవేత్త దుశ్చర్ల సత్యనారాయణ సృష్టించిన అడవిని సందర్శించారు.ఈ సందర్భంగా కళా శాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ ఏమాత్రం స్వార్థం లేకుండా తనకున్న 70 ఎకరాల భూమిని అడవిగా చేసిన మహనీయుడు దుశ్చర్ల సత్య నారాయణ అని, ప్రకృతి పట్ల వారికున్న ప్రేమను ఈ అడవి తెలియజేస్తుందని అన్నారు.ప్రకృతి వనం సంద'ర్శనలో భాగంగా దుశ్చర్ల సత్యనారాయణ సృష్టించిన అడవి గురించి విద్యార్థులు వివరంగా తెలుసుకున్నారు. చెట్లు, మొక్కలు, వివిధ జీవజాతులు ఎలా సహజసిద్ధంగా పెరుగుతాయో విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రకృతి వలన మనిషికి కలిగే అనేక లాభాలపై అవగాహన పెంపొందించుకున్నారు.ఈ సందర్శన సమయంలో జగదీశ్ సహాయకులుగా వ్యవహరి ంచి విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించా రు.తదనంతరం సూర్యాపేట మున్సిపాలిటీ కమిటీ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యా ర్థులు శిక్షణ పొందారు. పర్యావరణ నిపుణుడు సాయి ప్రసాద్ తడి చెత్త, పొడి చెత్త వేరు చేయు విధానం మరియు వాటి ద్వారా ఉపయోగకర మైన వర్మి కంపోస్ట్, ఇటుకలు తయారుచేసే విధానాన్ని ప్రదర్శించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, అకడమిక్ కోఆర్డినే టర్ డాక్టర్ జె. చిన్నబాబు, అధ్యాపకులు డాక్టర్ రత్న మంజుల,డాక్టర్ జి. సునీత, డాక్టర్ తందు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ పి. బ్రహ్మం, డాక్టర్ ఎం. రవీందర్ రావు, డాక్టర్ రాచమళ్ళ శ్రీను, టి.శ్రీనివాస్, ఆంజనేయులు, అమర్, నరేష్, రాధిక, రవి మరియు అధ్యాపకేతర సిబ్బంది షరీఫ్, ఆంజనేయులు, నవీన్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్గొండ పట్టణ ప్రజలు శ్రీరాముని కృపతో సుఖ : సంతోషాలతో ఉండాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ బ్యూరో, మార్చి 27 (వార్తా వేదిక సూర్య )

నల్గొండలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి వచ్చే సంవత్సరం శ్రీరామనవమి నాటికి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ పట్టణం లోని రామగిరి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రామగిరి దేవాలయానికి ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు తరలివస్తారని చెప్పారు. దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, వైకుంఠ దర్శనం, ఉత్తర ద్వార దర్శనం వంటి సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దర్శన మార్గాల విస్తరణ కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటికే చర్చలు జరుపుతున్నామని, నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రామగిరి రామాలయానికి గొప్ప చరిత్ర ఉందని గుర్తుచేస్తూ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే, దేవాలయ భూములకు ఇబ్బంది కాకుండా నేషనల్ హైవే మార్గాన్ని బైపాస్ ద్వారా మళ్లించామని పేర్కొన్నారు.నల్గొండ పట్టణ ప్రజలు శ్రీరాముని కృపతో సుఖ : సంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో రామగిరి రామాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఉత్తర ద్వార దర్శనానికి కృషి చేస్తానని చెప్పారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, కార్పొరేటర్లు, భక్తులు ,ప్రజలు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ బ్యూరో, మార్చి 27 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహలతో ఉండేలా, జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా ఆశీర్వదించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ శ్రీ సీత రామచంద్ర స్వామిని ప్రార్థించారు.

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం తన క్యాంపు కార్యాలయం వద్ద నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో నిర్వహించే కళ్యాణోత్సవానికి ఆయన జిల్లా యంత్రాంగం తరఫున పూజాది కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు.

పట్టు వస్త్రాలు, తలంబ్రాలను తలపై పెట్టుకొని మేళతాళాలతో వచ్చి క్యాంపు కార్యాలయంలో ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులకు వాజిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు టిని అందజేశారు.

ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా యంత్రాంగం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు,తలంబ్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. నల్గొండ జిల్లా మరింత అభివృద్ధి సాధించి జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా సీతా రామచంద్ర స్వామి ఆశీర్వదించాలని కలెక్టర్ ప్రార్థించారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం



మహేశ్వరం మార్చ్ 27 వార్త వేదిక సూర్య

శ్రీరామనవమి వేడుకను పురస్కరించుకొని మహేశ్వరం గ్రామంలో ప్రతి ఏటా సీత సమేతుడైన శ్రీ రామచంద్రుని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి అక్కన్న మాదన్నలు నిర్మించిన గడికోటలో భజన భజంత్రీలతో కాటేపల్లి శ్యామ్ సుందర్ శర్మ, వేదమంత్రాలు ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో గణనీయంగా మునగపాటి నవీన్ స్వప్న దంపతులు పొద్దుటూరి శ్రీకాంత్ దంపతులు కళ్యాణంలో కూర్చొని ఘనంగా నిర్వహించారు ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకను పురస్కరించుకొని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు మహేశ్వరం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం కుల మతాలకు పార్టీలకు అతీతంగా నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీరామనవమి గడికోట కమిటీ సభ్యులు రాములవారి కళ్యాణాన్ని నిర్వహించారు ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు కల్యాణం అనంతరం సీతారాముల వారి అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఆనంద్ మొబైల్ అతని స్నేహితులు కలిసి నిర్వహించారు భక్తులు తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామ పెద్దలు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్,మాజీ సర్పంచ్ స్వర్ణ గంటి ఆనందం, కూన యాదయ్య పోతర్ల సాంబయ్య ఉప సర్పంచ్ జో రాల రమేష్ , శ్రీ శివగంగా దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, పిఏసిఎస్ డైరెక్టర్లు పోల్కం బాలయ్య,కాడేమోని ప్రభాకర్, కాకి కుమార్ ,దోమ శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు టిశీగిరికారి మక్కాజి బేబీ, పోల్కం మహేందర్, సునీత, ఆవుల కాడి కిష్టమ్మ, స్వర్ణ గంటి సంజీవ, ఆజాం,కాడేమోని ప్రభాకర్ స్వాతి, శాలిని సన్నీ,కాకి పరమేష్,దిద్దెల శ్రీశైలం ఆకుల వీరబాబు సున్నం కృష్ణ స్వప్న హనుమంతు రూకేష్ రేవెల్ల చంద్రమౌళి మరియు బంగారు గళ్ళ లాజర్ దుద్దు కృష్ణ అల్లే శ్రీశైలం వనంపల్లి శ్రావణ్ పేల మహేందర్ బాదర్గూడ మహేందర్ కమిటీ సభ్యులు అనగోని అనిల్ ఒగ్గు స్వామి ఒగ్గు లింగం కానాపురం చెన్నయ్య రాజు క రవి ఆకాష్ కటికల మహేందర్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## లింగరాజుపల్లి గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### -భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం


ఆత్మకూరు (ఎం), మార్చి 27 (వార్త వేదిక సూర్య):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్, పెద్దల సమక్షంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోక కల్యాణం కోసం అవతరించిన శ్రీరామచంద్రుని జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామస్థులందరూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఆధ్యాత్మిక శోభతో ఆలయాలు ఉదయం నుండే స్థానిక శ్రీ సీతారామస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రోభాయాత్ర సాయంత్రం వేళ స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. భజన బృందాల కీర్తనలు, కోలాట ప్రదర్శనల మధ్య శోభాయాత్ర పురవీధుల్లో వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా, సీతారాముల కళ్యాణం ఉత్సవంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, లక్ష్మీ దంపతులు

చౌటుప్పల్, (వార్త వేదిక సూర్య)



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా, సీత రామచంద్ర స్వామివారి కల్యాణోత్సవంలో... స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు దంపతులను శాలువ కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, బాలు మహేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్, ఊదరి యాదయ్య, గడ్డం ఇందిరా రాజరత్నం, ఆలే శ్రీలత చిరంజీవి, మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకర చారి, మాజీ కౌన్సిలర్ ఆలే నాగరాజు, మాజీ ఎంపిటిసి గ్యార కృష్ణ, శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిలివేరు నరసింహ, ఉపాధ్యక్షులు అంతటి బాలరాజు గౌడ్, ఇప్ప వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కేతరాజు శ్రీకాంత్, కార్యదర్శి చికూరి సాయి, సహాయ కార్యదర్శి, చంద్రకాంత్, కోశాధికారి గుండెబోయిన వేణు యాదవ్, గౌరవాధ్యక్షులు కెతరాజు అచ్చయ్య, సద్గుణాచారి, నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన రమేష్ కు మెరుగైన వైద్యం అందించాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం



నల్లగొండ బ్యూరో, మార్చి 27 (వార్తా వేదిక సూర్య )

మున్సిపల్ ట్రాక్టర్ పైన చెత్త సేకరణ చేస్తున్న క్రమంలో ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గూడపూర్ రమేష్ కు మెరుగైన చికిత్స అందించడానికి, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం కోరారు. శుక్రవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రమేష్ ను మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగిన సందర్భంలో మున్సిపల్ అధికారుల సరైన రీతిలో స్పందించడం లేదని ఆరోపించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే హాస్పిటల్ లో చేర్పించి అందుకు కావలసిన వైద్యం ఆర్థిక సహకారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మెరుగైన చికిత్స కోసం అధికారులు ప్రయత్నం చేయాలని, కోలుకునే వరకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో రాత్రి డ్యూటీలో ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న అన్నపూర్ణ ఆరోగ్య పరిస్థితి కూడా ఇబ్బందిగానే ఉందని ఆమెను కూడా ఆదుకోవాలని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ లేకపోవడం బాధాకరమని కార్మికుల వేతనాల నుండి కటింగ్ అవుతున్నప్పటికీ వైద్యం పొందలేని పరిస్థితి ఉందని అన్నారు. జిల్లా మంత్రి జోక్యం చేసుకుని జిల్లా కేంద్రానికి ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు, సిపిఎం జిల్లా నాయకులు పుచ్చకాయ నర్సిరెడ్డి, నలపరాజు సైదులు ,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకాయల సంతోష్, జీడిమెట్ల నరసింహ, పందుల లింగయ్య, చిక్కుల రాములు, బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యండలి జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయండి

## ప్రజానాట్యమండలి,జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి



నాంపల్లి మార్చి 26(వార్త వేదిక సూర్య)

ఈరోజు శుక్రవారం నాంపల్లి మండలం పస్నూరు గ్రామంలో ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలు ఏప్రిల్ 6 7 తేదీల్లో నల్లగొండ పట్టణ కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరుగుతుందని ఈరోజు కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమడలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని ఆయన మాట్లాడుతూ దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్యమండలి కలకల కోసం కాదు కల ప్రగతి కోసం అనే నినాదంతో వీధి నాటకం పోరాట ఆయుధం గ మలచుకొని ప్రజల చైతన్యం కోసం నిరంతరం పాటయి ఆటై ముందుకు సాగుతుంది ప్రజానాట్యమండలని ఈ సందర్భంగా వారున్నారు నీటికి చలం ఉంటేనే ఏటికి వరదొస్తుంది నిప్పున జ్వలనం ఉంటేనే గుప్పున మంటొ వస్తుంది అంటారు సినారె నీటికి చైతన్యం చలనం నిప్పుకు చైతన్యం జననం ప్రకృతికైనా సామాజిక సమాజానికైనా ఈ చైతన్యమే పురోగమనం సాధనం అని వారన్నారు ఆ చైతన్యానికి ప్రతిరూపంగా 82 వసంతాలలో ప్రజా జీవితంలో విడదీయరాని భాగమై వ్యక్తీకరించి ఓ సువిశాల మధ్యమం ప్రజానాట్యమండలని వారన్నారు ప్రజా శ్రామిక సోదరుల నుండి పుట్టిన జానపద గ్రామీణ కలలు ప్రపంచీకరణ పడక నీడలో వస్తున్న వింత పోకడల్లో నిర్వీర్యం అవుతున్నాయని మానవత్వ మానవ సంబంధాలు కుటుంబ జీవన వ్యవస్థలు తిరోగమనములు పయనిస్తున్నాయని ఆటపాటల తోనే జీవన వృత్తిగా మంచుకున్న ఈ నేపథ్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న పోరాటాల గడ్డ నల్లగొండ జిల్లా 8వ మహాసభలు సంస్కృతిక ఉత్సవాలు ఏప్రిల్ 6 7 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్టు అభ్యుదయ వాదులు మేధావులు ప్రజలు సహకరించి కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా జినుకల గోపమ్మ, లాలమ్మ, చాపల ముత్యాలు, అశ్విని, స్నేహ, నందిని,పెద్ద సైదమ్మ, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం మండలంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

## గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్



మహేశ్వరం మార్చి 27 వార్త వేదిక సూర్య

మహేశ్వరంలో: మండల కేంద్రంలో శ్రీ అక్కన్న మాదన్న లు నిర్మించిన గడికోట లో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ , శ్రీరామనవమి ,పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం గ్రామంలో సీతారాముల కళ్యాణం మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతాయి,గ్రామాల్లో ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవాల్లో భక్తులందరూ సీతారాములను దర్శించుకున్నారు. లోక కళ్యాణం కోసం జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు, శ్రీరామనవమి పర్వదినాన రాష్ట్ర ప్రజలందరిపై స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



# కన్నుల పండువగా శ్రీరామనవమి వేడుకలు

## ఘనంగా రాములోరి కళ్యాణ వైభవం

భూదాన్ పోచంపల్లి, మార్చి 27 (వార్త వేదిక సూర్య)

మండలంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయం, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి, పెద్దగూడెం, భీమనపల్లి , జిబ్లక్ పల్లి, వంకమామిడి పలు దేవాలయాల్లో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వేద బ్రాహ్మణులచే శాస్త్రక్తంగా కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారతలవకుమార్,13 వ వార్డ్ కౌన్సిలర్ సురపల్లి రాధిక రమేష్, దేవాలయ చైర్మన్ లు సీత సత్యనారాయణ, బల్ల దుర్వాసులు, మేకల రామకృష్ణారెడ్డి, అంకశీ వినోద్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్, సర్పంచ్ లు ఫకీరు లతా నర్సిరెడ్డి, బొక్క మల్లారెడ్డి, నాయకులు కందాల భూపాల్ రెడ్డి, ఫకీరు మల్లారెడ్డి వారాల వెంకట్ రెడ్డి, వారాల రామచంద్రారెడ్డి,, వనం ఉభయాకర్ ,ఏలూరు బాల్ రెడ్డి, మన్నెం ప్రభాకర్ రెడ్డి,చింతల వెంకటరెడ్డి , కందాల యాది రెడ్డి , ఆడెపు కృష్ణ, కొంగరి సాయి, కిరణ్ రెడ్డి లక్ష్మారెడ్డి రాజశేఖర్ రెడ్డి కాసుల శ్రీధర్ ముత్యాల వెంకటేశ్వర్ బాలు అరుణ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు .

## పల్లెర్ల గ్రామంలో కనులపండువగా శ్రీరామనవమి వేడుకలు

### -పల్లెర్ల భక్తజనం రామనామ సంకీర్తనం

ఆత్మకూరు (ఎం), మార్చి 27(వార్త వేదిక సూర్య):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల పరిధిలోని పల్లెర్ల,సిద్ధాపురం గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా సాగిన కళ్యాణ ఘట్టం

ఉదయం స్వామివారికి అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించిన అనంతరం, మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. మంగళవాయిద్యాల నడుమ, భక్తుల జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కళ్యాణ వేడుకలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి ముత్యాల తలంబ్రాలను వీక్షించి తరించారు. కళ్యాణం అనంతరం గ్రామ కమిటీ సభ్యులు,దాతల సహకారంతో భక్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళ గ్రామంలో సీతారాముల విగ్రహాలతో నిర్వహించిన శోభాయాత్ర ఆకట్టుకుంది. రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని, వీధులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రతి ఏటా పల్లెర్ల గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను గ్రామస్థులందరూ ఐకమత్యంతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ కమిటీ సభ్యులు మరియు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులు

చౌటుప్పల్ మార్చి 27 వార్త వేదిక సూర్య



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని దేవాలయంలో స్థానిక బస్టాండ్ వద్ద ఆవరణలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులు ఈ కళ్యాణం లో పాల్గొని కళ్యాణం కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం దేవస్థాన కార్యవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. అనంతరం విద్యార్థులు ముత్యాలు పలువురిని భక్తులను ఆకర్షించు కున్నాయి. సీతారాముల కళ్యాణం తిలకించేందుకు మున్సిపాలిటీ ప్రజలు కళ్యాణంలో తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి భక్తులు కన్యాదానం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, బాలు మహేందర్, దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ కౌన్సిలర్లు పిల్లల మర్రి మధుసూదన్, రమ్య, ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, బత్తుల వాణి విప్లవ గౌడ్, డైరెక్టర్లు గుర్రం వెంకటేశ్వర్లు వర్గాల రవి గౌడ్ చంద్రశేఖర్ నాయకులు అభిమానులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 301
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శనివారం
మార్చి 28, 2026

# కనుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

- భక్తిశ్రద్ధలతో పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి
- పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్





**కోరుట్ల, మార్చి 27 ( వార్త వేదిక సూర్య ) :** కోరుట్ల పట్టణం 6వ వార్డు పరిధిలోని యెకిన్ పూర్ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామంలోని పంచముఖ ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో తన స్వగృహం నుండి స్వామివారికి సమర్పించే మెట్టెలు, పుస్తెలు, పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను తలపై ధరించి భక్తిశ్రద్ధలతో శోభాయాత్రగా ఆలయానికి తీసుకువచ్చారు. మంగళ వాయిద్యాలు, కోలాటాల నడుమ సాగిన ఈ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. అనంతరం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వాటిని స్వీకరించి స్వామివారికి సమర్పించారు. పంచముఖ ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ సీతారాముల కళ్యాణం కనుల పండువగా సాగింది. లోక కళ్యాణం కోసం జరిగిన ఈ వేడుకలో జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ఘట్టాలను భక్తులు తన్మయత్వంతో వీక్షించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వేడుకను తిలకించడానికి మహిళలు, గ్రామ ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, అంజన్న మాలధారణ స్వాములు, గ్రామ పెద్దలు, యువకులు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీరామరక్ష సర్వ జగత్ రక్ష
# కన్నుల పండుగ సీతారాముల కళ్యాణం



**మహేశ్వరం, మార్చి 27 ( వార్త వేదిక సూర్య ) :** జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ మహేశ్వరం మండలం రావిరాలలో శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయం శ్రీ లక్ష్మీ నరసింహ భజన మండలి శ్రీ వీరాంజనేయ భజన మండలి శ్రీ రామాంజనేయ భజన మండలి అధ్యక్షులు యువజన నాయకులు మరియు భక్తుల సహకారంతో సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటేకార్ మధు మోహన్ మరియు గ్రామ పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణం పాల్గొన్నారు అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం వేలాది మంది భక్తులు పాల్గొన్నారు,

# శ్రీరాముని స్ఫూర్తితో జీవితం పావనం అవ్వాలి

- మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కావలి దశరథ







**మహేశ్వరం ,మార్చి 27 ( వార్త వేదిక సూర్య ) :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కావలి దశరథ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది . కావలి దశరథ మాట్లాడుతూ..ఒక కొడుకుగా, సోదరుడిగా, భర్తగా, తండ్రిగా, స్నేహితుడిగా,రాజు గా శ్రీ రామ చరితం అన్ని విధాలా ఆదర్శ ప్రాయం. ఆమహనీయుడి జీవితం మన జీవన గమనానికి తారక మంత్రం ! ధర్మం నిలిచిన చోటే శ్రీరాముడు – మన హృదయం ఆయన ఆలయం కావాలి.సత్యం నడిచిన ప్రతి మార్గం శ్రీరాముడిదే – ఆ మార్గంలో నడిచే మన జీవితం పవిత్రం కావాలి.మనసులో ధర్మం వెలిగితే ప్రతి శ్వాసలో శ్రీరాముడు – అదే నిజమైన రామనవమి ఉత్సవం.భక్తి అనేది కేవలం ప్రార్థన కాదు – అది జీవితం నడిపే మార్గదర్శి.ఇంటి లో శాంతి, మాటలో నిజాయితీ, హృదయంలో విశ్వాసం – ఇవే శ్రీరాముని ఆశీర్వాదాల రూపాలు. ప్రతి మనసులో రాముడు నివసిస్తే – ప్రతి రోజు శ్రీరామ నవమి అవుతుంది బంగారం.లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది. తర తరాలకు ఆదర్శనీయమైనది... సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని, ఆ దివ్యమూర్తులను ప్రార్థిస్తూ... గ్రామంలో ఉన్న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు విచ్చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,

# కల్వకోల్‌లో ఘనంగా సీతారాముల కళ్యాణం

- గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, రవి మాదిగ



**మహేశ్వరం మార్చి 27 (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో సీతారాముల కల్యాణం వైభోగంగా ఎంతో ఘనంగా నిర్వహించరు, కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కల్వకోలు గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, రవి పాల్గొనరు, సర్పంచ్ మాట్లాడుతూ సీతారాములు రాష్ట్ర గ్రామ ప్రజలను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆశీర్వదించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హనుమాన్ టెంపుల్ అధ్యక్షులు సాయిని జెపాల్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ జనార్దన్ గౌడ్, వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు కాసాని ఆనంద్ గౌడ్, పెండాల్ నరసింహ, చెన్నయ్య, వెంకటేష్, రమేష్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య







**యాదగిరిగుట్ట మార్చి 27 ( వార్త వేదిక సూర్య ) :** యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సైదాపూర్ ,మైలార్ గూడెం , వంగపల్లి, యాదగిరిగుట్ట పట్టణంలోని ఐదవ వార్డు,అరవ వార్డు, శ్రీరామ్ నగర్ లో, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్ ఏడో వార్డు కౌన్సిలర్ పెలిమెల్లి లావణ్య శ్రీధర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**మహేశ్వరం, మార్చి 27 ( వార్త వేదిక సూర్య ) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం కొలనుగూడ గ్రామం పెద్దల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించరు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ..ఒక కొడుకుగా, సోదరుడిగా, భర్తగా, తండ్రిగా, స్నేహితుడిగా,రాజు గా శ్రీ రామ చరితం అన్ని విధాలా ఆదర్శ ప్రాయం. ఆమహనీయుడి జీవితం మన జీవన గమనానికి తారక మంత్రం ! ధర్మం నిలిచిన చోటే శ్రీరాముడు – మన హృదయం ఆయన ఆలయం కావాలి.సత్యం నడిచిన ప్రతి మార్గం శ్రీరాముడిదే – ఆ మార్గంలో నడిచే మన జీవితం పవిత్రం కావాలి.మనసులో ధర్మం వెలిగితే ప్రతి శ్వాసలో శ్రీరాముడు – అదే నిజమైన రామనవమి ఉత్సవం.భక్తి అనేది కేవలం ప్రార్థన కాదు – అది జీవితం నడిపే మార్గదర్శి.ఇంటి లో శాంతి, మాటలో నిజాయితీ, హృదయంలో విశ్వాసం – ఇవే శ్రీరాముని ఆశీర్వాదాల రూపాలుప్రతి మనసులో రాముడు నివసిస్తే – ప్రతి రోజు శ్రీరామ నవమి అవుతుంది బంగారం.

లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది. తర తరాలకు ఆదర్శనీయమైనది... సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని, ఆ దివ్యమూర్తులను ప్రార్థిస్తూ... గ్రామంలో ఉన్న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచు మాజీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు చేసిన భక్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,

# రామునిబండలో ఘనంగా శ్రీరాముల కల్యాణోత్సవం





**మోత్కూరు, మార్చి 27 (వార్తా వేదిక సూర్య):** శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ పరిధిలోని జామచెట్ల బావి,బికొండాపురం గ్రామాల మధ్యలో ఉన్నట్టువంటి రాముని బండలో శ్రీరాముల కళ్యాణోత్సవాన్ని అర్చకులు హరిబాబు శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు బీసు భాషా గౌడ్, నీల యాకస్వామి, మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న, 9వ కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యని రాజు తదితరులు పాల్గొన్నారు.

# గడికోటలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





**మహేశ్వరం మార్చ్ 27 (వార్త వేదిక సూర్య) :** మహేశ్వరం మండల కేంద్రంలోని అక్కన్న మాదన్న నిర్మించిన గడికోటలో శ్రీ రాములవారి కళ్యాణం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని తిలకించారు,ఈ కళ్యాణానికి ముందు స్వాములవారిని గ్రామంలో ర్యాలీగా తీసుకువచ్చి రాముల వారి కళ్యాణం చేయడం జరిగింది, వారి కళ్యాణం పులకరించిన భక్తులు స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక ప్రజలు హాజరై స్వామివారి కల్యాణి తిలకించారు, రాముల వారి కళ్యాణం వేద పండితుల మధ్య సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి రాములవారితో సీతమ్మ మెడలో వేద పండితుల సమక్షంలో పెళ్లి వేడుక నిర్వహించారు, ఈ కమనీయమైన వేడుకను చూసి భక్తులు , ఈ శ్రీరామనవమి సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తితో సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు,, కల్యాణ మహోత్సవం అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల్లో సర్పంచ్లు వార్డు మెంబర్స్ , మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, వార్డు మెంబర్స్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**